

# సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 7 నవంబరు 2025 పేజీలు 8


## గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి
- పాఠశాల స్థాయి దాటిన తర్వాత కూడా క్రీడలను నిత్యం కొనసాగించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటిని సమానంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.గురువారం గోపాలపేట మండలంలోని బుద్దారం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. వీరితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి,అచ్యుత్ రామారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి తెలకపల్లి,వెల్దండ పాఠశాలల జట్ల మధ్య కబడ్డీ మ్యాచ్ తో ఆటల పోటీలను ప్రారంభించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ ఆటల పోటీల్లో వనపర్తి జిల్లా నుంచి గోపాల్పేట, పెద్దమందడి, కొత్తకోట, నాగర్ కర్నూల్ జిల్లా నుంచి కొల్లాపూర్, తెలకపల్లి, వెల్దండ, మన్ననూరు పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. జోనల్ స్థాయి లో గెలిచిన చెట్లు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కానున్నాయి. అంతకుముందు కార్యక్రమంలో చిన్నారెడ్డి ప్రసంగిస్తూ వనపర్తి కేవలం వనాలపర్తి మాత్రమే కాదని ఇది ఆటలపర్తి కూడా అని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటిని విద్యార్థులు సమానంగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మీరుకూడా

మిగతా 2లో





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్‌తో కలిసిహౌసింగ్ అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి? వాటిలో ఎన్ని బేస్ మెంట్, రూఫ్, స్లాబ్ దశల్లో ఉన్నాయి? ఇంతవరకు ఎన్నిపూర్తయ్యాయి? అని హౌసింగ్ పీడీశంకర్ నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలాల వారీగా ఎంపిడివోలకు ఇచ్చిన ఇండ్ల నిర్మాణాలలో ఎవరెవరు లక్ష్యం చేరుకున్నారని ఎంపిడివోలను ప్రశ్నించారు. లక్ష్య సాధనలో వెనకబడి ఉన్న నర్వ, మరికల్, మక్తల్ మండలాల ఎంపిడివోలను కలెక్టర్ వివరణ కోరారు. ఆయా ఎంపిడివోలు ఇసుక, మొరం, వర్షాల కారణంగా ఇండ్ల నిర్మాణాలకు ఆటంకం కలిగిందని తెలపగా, అత్యధికంగా వర్షాలు కురిసిన ఇతరజిల్లాల్లోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని, కానీ మనజిల్లాలో ఇలాంటి కారణాలతో నిర్మాణాలు నిలిచి పోయాయని చెప్పడం సరి కాదన్నారు. వారం రోజుల్లో నిర్మాణాలను వేగిరం చేయాలన్నారు. ఇప్పటి వరకు అసలు నిర్మాణాలను మొదలు పెట్టని వారి ఇండ్లను 45 రోజుల కాల పరిమితి నిబంధన ప్రకారం రద్దు చేయాలని కలెక్టర్ చెప్పారు. కొత్తగా వచ్చిన ఎంపిడివోలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా పర్యవేక్షణ

మిగతా 2లో

## జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ 17న చలో ఢిల్లీ చేపడుతాం

- పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** గురువారం పాలమూరు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అధ్యక్షతన పాలమూరు విశ్వ విద్యాలయం లైబ్రరీ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ ఆక్టోబర్6 న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు కాబట్టే అతని మీద కాలి బూటు తోదాడి చేశారని గతంలో 51 మంది జడ్జీలు ఉన్నపుడు వల్ల మీద జరగని దాడి 1111కేవలం గవాయ్ మీదనే జరిగిందని ఆవేదన వ్యక్త పరిచారు.గవాయ్ దళితుడు కాబట్టే విశ్వాసల పేరుతో దాడి చేశారు అని ఈ దాడిని ప్రధాన మంత్రి , రాహుల్ గాంధీ, సోనియాగాంధీ వామపక్షాలు, దళిత పక్షాలు అందరూ కేవలం ఖండన వరకు మాత్రమే పరిమితం అయిందని కానీ ఒక్కరు కూడా కనీసం ఎందుకు చర్య తీసుకోవాలని సుమోటోగా తీసుకోవాలని కేంద్రం మీద ఢీల్లి ప్రభుత్వం మీద ఎవరు పోరాటం చేయలేదని కానీ ఎంఆర్‌పైఎస్ చూస్తూ ఉండదని అన్నారు. కనీసం సుమోటోగా తీసుకోకుండా గతంలో జడ్జీలు కూడా కోర్ట్ వ్యవస్థ మీద వ్యాఖ్యలు చేస్తే జడ్జీల మీద చర్య తీసుకున్నారు కానీ గవాయ్ మీద ఏకంగా బూటు తో దాడి చేస్తే స్పందన లేకపోవడం బాధాకరం అన్నారు.గతంలో రౌడిషిటర్ల మీద ఎన్ కౌంటర్ చేస్తే స్పందించిన జాతీయ మానవ హక్కుల సంఘం కూడా స్పందించకపోవడం బాధకరం

మిగతా 2లో

## రైతుల సంక్షేమమే ప్రభుత్వమే ధ్యేయం

- రైతులు పండించిన వరి ధాన్యమును చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్
- రైతులు మోస్తాదు యూరియా వాడి పంటలు సాగు చేయాలి
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి





**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రములో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , హాజరయ్యారు.మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యము కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, మరియు ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో కరువు కాటకా లకు నిలయంగా ఉండేది కానీ గత పది సంవత్సరాల నుండి ఇప్పుడిప్పుడే రైతులు అభివృద్ధి చెందడం జరుగుతుంది. గతంలో కూడా రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేసేది.ఈ ప్రభుత్వాలు వచ్చిన రైతుల సంక్షేమమే కోసం మే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో నే మద్దతు ధర 2386 రూపాయలు కొనుగోలు చేయడం జరిగింది తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని మహిళా సంఘాల ద్వారా వరికొనుగోలు కేంద్రాలనుఏర్పాటు చేసి మహిళలకు కూడా ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. అదేవిధంగా ధాన్యము కొనుగోలు చేసిన వెంటనే రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు నమోదు కావడం జరుగుతుంది. రైతులకు రైతులకు వరి కొనుగోలు కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా అన్ని విధాలుగా ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. మద్దతు ధరతో పాటు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 నవంబరు 2025

## 17న చలో ఢిల్లీ చేపడుతాం

(మొదటి పేజీ తరువాయి)

అని అంబేద్కర్ పెరు చెప్పి ఓటు బ్యాంకు మలుచుకున పార్టీలు కూడా ఈ విషయంలో దేశంలో కేవలం సోషల్ మీడియాలో ఖండించి వదిలేశారని ఆవేదన వ్యక్త పరిచారు. ఎక్కడైతే ఈ కాలిబూటుతో దాడి జరిగిందో అదే ఢిల్లీలో 30 కోట్ల మంది దళితుల పక్షాన ఈనెల17న చలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. దేశంలో దళితులు పక్షాన ఏంఆర్‌పైఎస్ ఉంటుందని ఈ కార్యక్రమనికి రాజ్యాంగ వాదులు, మేధావులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున డిల్లీకి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, అధికారప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ మాదిగ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్, పరుశురాం, కమలాకర్ మాదిగ జిల్లా అధ్యాషులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ ఆటోను ఢీకొన్న కారు







**పెబ్బేరు సూర్య న్యూస్ :** జాతీయ రహదారిపై లేబర్ ఆటోను.. కారు ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామానికి చెందిన కా ం ద ్ ం ్ ం మహిళాలు పత్తి చేను కూలి చే య ం డా ని కి గ ం ర ం వా ర ం ఉదయం ఆటోలో వ ం న పా డ ్ ం మండలం బోరెల్లి. గ్రామానికి వెళ్తున్నారు.ఈ క్రమంలో కర్నూల్ నుంచి వనపర్తికి వస్తున్న కారు పట్టణంలోని జాతీయ రహదారిపై కర్నూల్ బైపాస్ విభాగిని మలుపు వద్ద ఆటోను ఢీ కొట్టింది.ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న కూలీలు అక్కమ్మ, పీరమ్మ, గీరమ్మ లతో పాటు డ్రైవర్ రవి లకు తలకు తీవ్ర గాయాలయ్యాయి.మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న సిబ్బంది క్షతగాత్రులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో ఆటోలో సుమారు 15 మంది మహిళా కూలీలు ఉన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఈ ఘటనపై స్పందించి పార్టీ నాయకులకు గాయపడ్డ వారిని ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య అందేలా చూడాలని ఆదేశించారు

## రైతుల సంక్షేమమే ప్రభుత్వమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

సన్నవడ్లకు రూ.500 చొప్పున ప్రభుత్వం బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోగా డబ్బులు జమ అవుతాయని వివరించారు.అదేవిధంగానేను కూడా ఒక రైతు బిడ్డను ఈసారి మా పొలంలో సగం భాగం యూరియా లేకుండా పంటలు పండించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యము ప్రభుత్వమే కొనుగోలు చేయాలని లక్ష్యంతో ఈ సంవత్సరం జిల్లాలో 80 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటిగా ధరూర్ మండల కేంద్రంలో సెంటర్లు ప్రారంభించడం జరుగుతుంది వారం రోజుల్లో జిల్లాలో అన్ని ఐకెపి సెంటర్లు పిఎస్సిఎస్ సెంటర్లను ద్వారా రైతులు పండించిన వరి ధాన్యము కొనుగోలు చేయడం వెంటనే వారికి రెండు మూడు రోజులు వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుంది. రైతులు పండించిన వరి ధాన్యము తేమశాతం 17 లోపు ఉండాలి ఇలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం సెంటర్లలో రైతులకు ఇలాంటి గన్ని బ్యాగుల కొరత లేకుండా అన్ని రకాల సదుపాయలతో ధాన్యము సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది దాదాపుగా రెండు లక్షల టన్నుల వరకు వరి ధాన్యమును కొనుగోలు చేస్తే రైతులకు ఐదు కోట్ల వరకు డబ్బులు రావడం జరుగుతుంది.రైతులు పండించిన ధాన్యము ఇతర దళారీలకు వేయకుండా నేరుగా మీ సమీపంలోని ధాన్యము కొనుగోలు కేంద్రములకు వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన 2386 ధర కొనుగోలు చేసి రెండు మూడు రోజుల్లో మీ ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుంది ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గతంలో ఈ సెంటర్లో నందు రెండు మూడుసార్లు వచ్చి పరిశీలించడం జరిగింది. చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించడం జరిగింది . ఈ సంవత్సరం ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని సెంటర్లో ముందుగానే అన్ని ఏర్పాట్లను చేయడం జరిగింది కాబట్టి రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు , వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్, విజయ్ భాస్కర్ రెడ్డి, డి.వై రామన్న, శ్రీరాములు రంగస్వామి, యుగంధర్ గౌడ్, కురుమన్న, కర్రెప్ప ,కృష్ణ రెడ్డి, ఐకెపి, మహిళా సంఘ నాయకురాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా : అయిజలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఐజ సూర్య న్యూస్:** రైతులకు మద్దతుగా, గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఏఐసీసీ కార్యదర్శి మరియు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, అయిజ మండల సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, అయిజ మండలం సింగిల్ విండో డైరెక్టర్ సంకాపురం రాముడు కలిసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.కేంద్రం ప్రారంభం అనంతరంనాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని రైతులెవరూ నష్టపోకూడదు అనే ఉద్దేశంతో గిట్టుబాటు ధర కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం ప్రతి రైతు తన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకొని లబ్ధి చేకూరాలని సంకల్పించింది అని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రయోజనం పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జయన్న, ఆర్.శ్రీధర్‌తో పాటు కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, సింగిల్ విండో సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రెండవ జత యూనిఫామ్ని పంపిణీ చేసిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని బురెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించి విద్యార్థులకు రెండవ జత యూనిఫామ్ ఇవ్వడం, పార్ట్ 2 పుస్తకాలను ఇవ్వడం జరిగింది. పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనంఅందించాలని వంటవారికి తెలియజేశారు. మెనూ ప్రకారం కంపల్సరిగా ఇవ్వాలని వారానికి మూడు గుడ్లు ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులందరికీ ఎఫ్ ఆర్ ఎస్ ను 100% పూర్తి చేయాలని ఎస్ఏ 1 మార్కులను ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది.

## కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట విద్యాశాఖ అధికారి మౌఖిక ఆదేశాల మేరకు జిల్లాలోని 17 పీఎం శ్రీ పాఠశాలలో బాలికలకు కరాటేలో శిక్షణ ఇచ్చేందుకు కరాటే శిక్షకులు (కరాటే మాస్టర్లు) ఈ నెల 9 సాయంత్రంలోపు జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో గల డీవైఎస్‌వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకునే కరాటే మాస్టర్లు మహిళలు, స్థానికులైతే మొదటి ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని సూచించారు. అనంతరం ఇందిరా డైరీ షీప్ ఫామింగ్ స్కీమ్ కింద కొడంగల్ నియోజక వర్గంలోని మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి మండలాలతో పాటు మద్దూరు, కోస్గి మున్సిపాలిటీ లలో 631 అప్లికేషన్స్‌లు వచ్చాయని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ రషీద్ కలెక్టర్ కు వివరించారు. వచ్చిన అప్లికేషన్స్ లను ఆయా మండలాల ఎంపీడీవో లు వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవో లు గ్రామాల్లో పారిశుద్ధ్యం, ఆస్తి పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు రోజూ నిర్ణీత సమయంలోపు గ్రామాలకు చేరుకుంటున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే బాల్య వివాహాల నివారణకు సంబంధించి ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని అడిగారు. అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో హెల్ప్ లైన్ నంబర్ ను రెండు రోజుల్లో రాయించాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో డిఆర్డిఓ మొగులప్ప, హౌసింగ్ డీ. ఈ, అన్ని మండలాల ఎంపీడీవో లు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మవిశ్వాసంతో చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యున్నతంగా రాణించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మంచి క్రీడాకారుడని, ఆయనకు ఫుట్బాల్ ఆటపై ఎంతో ఉందని, ఖాళీ సమయం దొరికినప్పుడల్లా ఫుట్బాల్ ఆడేందుకు ఇష్టపడతారని తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అమ్మాయిలు క్రికెట్, ఫుట్బాల్ ఆటల్లో రాణించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో క్రికెట్లో నిర్వహిస్తున్న లీగ్ మ్యాచ్ల ద్వారా ఎంతోమంది ప్రతిభ కనబరిచిన వారు జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారని, అదే మాదిరిగా ఫుట్బాల్ లో సైతం రాష్ట్రాల మధ్య లీగ్ మ్యాచ్లు నిర్వహించాలని అన్నారు. వందేమాతర గీతాన్ని రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు అందరూ వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాలని గుర్తు చేశారు. గోపాల్పేట ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనకు బిడ్డలాంటిదని, ఈ పాఠశాల ఏర్పాటు కోసం తాను ఎంతో కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ పాఠశాలకు మరో ఎకరా స్థలాన్ని క కేటాయించేందుకు ప్రతిపాదించినట్లు, దాన్ని పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని కేటాయించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నిటితో పాటు విద్యార్థులు ఆరోగ్యంపై కూడా దృష్టి సాదించాలని సరేనా ఆహారం తీసుకోవడంతో పాటు, యోగ సాధన చేయాలని సూచించారు. అదేవిధంగా సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ పుట్టిన నేలను మర్చిపోవద్దని విద్యార్థులకు సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో ఓటమిని ఒక పాఠం గా తీసుకుని, మళ్లీ సాధన చేసి విజయాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఓటమి అనేది ముగింపు కాదని విద్యార్థినులకు సూచించారు. క్రీడలని పాఠశాల స్థాయిలో మాత్రమే కాకుండా భవిష్యత్తులో కూడా ముఖ్యం ఆడుతూ కొనసాగించాలని తెలియజేశారు. అలా చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం బాగుంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వైద్య విద్యలో సీటు సంపాదించిన విద్యార్థిని హిమబిందు, కబడ్డీలో జాతీయస్థాయిలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని నందినిని ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించారు. స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి హాజరై ఆటల పోటీలను ప్రారంభించిన ముఖ్య అతిథులను పాఠశాల సిబ్బంది సత్కరించారు.

***చేపల మార్కెట్ను వినియోగంలోకి తేవాలి..*** గోపాల్పేట మండల కేంద్రంలో నిర్మించిన చేపల మార్కెట్ను వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గోపాల్పేట లో నిర్మించి నిరుపయోగంగా ఉన్న చేపల మార్కెట్ను కలెక్టర్ పరిశీలించారు. దీని వినియోగంలోకి తీసుకురావడానికి వెంటనే బోర్ ద్వారా నీటి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరపున సభ్యులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

***స్థల పరిశీలన చేసిన కలెక్టర్..*** మండల పరిధిలోని పోలికపాడు గ్రామ పరిధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి పరిశీలించారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలన చేశారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రదేశంలో కనెక్టివిటీ,సౌకర్యాల గురించి ఆరా తీశారు. డివైస్ సుధీర్ రెడ్డి, డిసిఒ ప్రమోద, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తాసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో అయిషా పాల్గొన్నారు.

## అమరచింతలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : కలెక్టర్‌కు వినతిపత్రం



**అమరచింత, సూర్యన్యూస్:** పత్తిరైతుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పత్తి కొనుగోలు కేంద్రాన్ని అమరచింత మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా కమిటీ అధ్యక్షులు కే. రాజన్న మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 14 మండలాల్లో పత్తి రైతులు కొనుగోలు కేంద్రం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన అన్నారు. జిల్లాలో పెద్దఎత్తున పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారని వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రం లేక దళారులు తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆందోళన చెందారు. తక్షణమే జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు వినతిపత్రం ద్వారా కలెక్టర్కు కోరినట్లు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, వాసారెడ్డి, రంగారెడ్డి, భాస్కర్ రెడ్డి, గోవర్ధన్, చంద్రసేనారెడ్డి, నల్లారెడ్డి, వెంకటయ్య, బాలచంద్రారెడ్డి, డేవిడ్, కె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్ లో గురువారం నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ మురళితో కలిసి పనులు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్. కౌన్సిలర్, బండి శ్రీనివాసులు. సుంకరి నిర్మలా బాలరాజ్. రహీమ్ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులకు పాల్గొన్నారు.

## వెల్టూరు పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతలప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వెల్టూరు గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోరువెచ్చని నీరు త్రాగడం, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ మధు నాయక్, హెల్త్ అసిస్టెంట్ జగదీష్, ఎంఎల్ హెచ్ పి నవ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్



**కేటీదొడ్డి సూర్యన్యూస్:** కొండాపురం గ్రామంలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్వ హన్మంతు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొండాపురం గ్రామ రైతు సోదరులకు తెలియచేయడం ఏమనగా ప్రభుత్వం మద్దతు ధర సన్న రకం కి 2389,దొడ్డు రకం 2369,సన్న రకం బోనస్ 500 మన గ్రామంలో ప్రభుత్వ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది అన్నారు. రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ మద్దిలేటి ఈదన్న సెంటర్ ఇంచార్జ్ వినోదమ్మా గ్రామ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియల్ నాయకులు యుగంధర్ గౌడ్ భీంరెడ్డి, నారాయణ రెడ్డి వెంకటరెడ్డి గోపాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## భవానీ మందిరంలో ప్రత్యేక కార్తీక పూజలు



**నారాయణపేట టౌన్ న వా ర్య న్యూ స్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అంబ భవాని మందిర్‌లో ఎస్ఎస్ కె సమాజ్ ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కా ర్తీ క దీ ప ం వెలిగించి కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ అధ్యక్షుడు నారాయణరావు నగరి మహిళా మండల్ అధ్యక్షురాలు రేణుక భాయ్ సోలాపూర్ విద్యార్థి సంఘ అధ్యక్షులు సత్యనారాయణ చామకూర ముఖ్య అతిథి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, సమాజపెద్దలు సభ్యులు అందరూ కలిసి కార్తీకదీపం వెలిగించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న అంబటిపల్లి వడ్లోలా మడుగు - రాకపోకలకు బంద్

- పలు గ్రామాల ప్రజలు, రైతులు అవస్తలు-పశు వులకు ఇబ్బందులు
- వంతెనను నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చాలి
- ఎమ్మార్పీఎస్ మండల సినీయర్ నాయకులు బంగారయ్య



**లింగాల, సూర్యన్యూస్:** ముసురుతో కూడిన భారీవర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై వాగులు ప్రవహిస్తూ ఉండడంతో ప్రయాణికులు రైతులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు బంగారయ్య వాపోయారు. గురువారం ఆయన మాట్లాడుతూ అంబటి పల్లి అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత రాయవరం గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు మార్గమధ్యంలో వడ్లోల మడుగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మడుగు మడుగుదాటలేక రాకపోకలు బంద్ అయినట్లు తెలిపారు. అంబటిపల్లి నుండి వరకు గల నాలుగు కిలోమీటర్ల మెటల్ రోడ్డు వివిధ గ్రామాలకు వెళ్లడానికి సౌలభ్యంగా ఉండడంతో రైతులు, పశువుల, గొర్రెల కాపరులు ప్రతిరోజు ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నారు. ఎప్పుడు వర్షాలు వచ్చినా ఈ మడుగు నిండుకుండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. ఎప్పుడు లేనంత వర్షాలు ఈ మడుగు ఉద్ధృతంగా ప్రవహిస్తూ రాకపోకలు బంద్ అయ్యి ప్రజలు అవస్థ పడుతున్నారని అన్నారు. దీంతో కోమటి కుంట వాయ అంబటి పల్లి వివిధ గ్రామాలకు ప్రయాణాలు సాగించే ప్రజలు, వాహనదారులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాడ్లోని మడుగు పై బ్రిడ్జిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా మండలంలోని పలు మార్గాలలో ఉన్న వాగులపై వంతెనలు లేక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాన మార్గాలతో పాటు బైపాస్ మార్గాలలో ఉన్న పలు వాగులు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల మధ్య ఉన్న వాగులపై వంతెనలు నిర్మించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైకోర్టు ఆదేశాలతో కృష్ణ విగ్రహంపై... చర్యలు తీసుకుంటా

- ఉంచాలా, తొలగించాలా అనేది ఉన్నతాధికారుల సూచనలు తీసుకుంటాం
- మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్ సూర్య ప్రతినిధి:** హైకోర్టు ఆదేశాలతో కృష్ణ విగ్రహంపై చర్యలు తీసుకుంటామని మహబూబ్ నగర్ మున్సిపల్ కమిషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కృష్ణ విగ్రహం కేసు విచారణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని డిఈఓ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృష్ణ విగ్రహాన్ని తొలగించాలని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ హైకోర్టులో కేసు వేశారని ఆయన తెలిపారు. దీంతో తనను విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే పట్టణంలోని డిఈఓ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృష్ణ విగ్రహానికి ఏమైనా అనుమతులు ఉన్నాయని మహబూబ్ నగర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ జోష్నాను, ఇతర అధికారులను ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అడగగా, విగ్రహానికి ఎలాంటి అనుమతులు లేవని అసిస్టెంట్ సిటీ ప్లానర్ జోష్ణ తో పాటు ఇతర అధికారులు విలేకరుల సమక్షంలోనే కమిషనర్ కు సమాధానం ఇచ్చారు. ఈ నేపథ్యంలో కృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు రమేష్ బాబుతో పాటు ఫిర్యాదుదారుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ లకు ఇద్దరకి గురువారం హాజరుకావాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఫిర్యాదారుడు హాజరుకాగా, కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబు హాజరు కాకపోవడంతో పాటు ఎందుకు రాలేదో అన్న సమాచారం సైతం ఇవ్వలేదన్నారు. కృష్ణ విగ్రహానికి ఎలాంటి అనుమతులు లేవని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు వివరణ ఇచ్చిన నేపథ్యంలో కృష్ణ విగ్రహంపై అతి త్వరలోనే యాక్షన్ తీసుకుంటామని కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి విలేకరులకు తెలిపారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో కృష్ణ విగ్రహాన్ని ఉంచాలా, తొలగించాలా అన్న అంశంపై అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్ సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ జోష్ణతో పాటు ఇతర టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మహబూబ్ నగర్ పట్టణంలోని డిఈఓ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కృష్ణ విగ్రహాన్ని వెంటనే తొలగించాలని సామాజిక కార్యకర్త నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ మరోసారి డిమాండ్. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి కృష్ణ విగ్రహాన్ని తొలగించాలని, లేనిపక్షంలో కోర్టు ధిక్కరణ కింద మరోసారి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తానని ప్రవీణ్ తెలిపారు.

# మాదాసి కురువలకు వెంటనే ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

- మండల అధ్యక్షుడు బెట్టరి నాగరాజు
- మెమో 1268 అమలుకు మాదాసి కురువ సంఘం డిమాండ్
- సాధించేవరకు పోరాటం విశ్రమించేది లేదు ప్రధాన కార్యదర్శి కొల్లేశ్వర్
- ఎస్సీకుల పత్రాల జారీపై చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్ శ్రీనివాసులకుకి వినతిపత్రం అందజేత
- మాదాసి కురువ సంఘం పిలుపుతో పెద్దకొత్తపల్లిలో హక్కుల పోరాటానికి నాంది



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** రాష్ట్ర మాదాసి కురువ,మాదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం పిలుపుమేరకు గురువారం పెద్దకొత్తపల్లి మండలంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తాసిల్దార్ శ్రీనివాసులకు అందజేశారు. అనంతరం మండల అధ్యక్షుడు బెట్టరి నాగరాజు మాట్లాడుతూ నేషనల్ ఎస్సీ కమిషన్ సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నంబర్ 1268 ప్రకారం మాదాసి కురువ,మాదారి కురువ సమాజానికి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రధాన కార్యదర్శి కొల్లె ఈశ్వర్ మాట్లాడుతూ తమ కులానికి చట్టబద్ధంగా గుర్తింపు ఉన్నప్పటికీ ఎస్సీ కుల ధ్రువపత్రాల జారీ విషయంలో ఆలస్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే సంబంధిత అధికారులను ఆదేశించి పత్రాల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బేవిని ధర్మయ్య, మండల అధ్యక్షులు బేటరీ నాగరాజు, ప్రధాన కార్యదర్శి కొల్లె ఈశ్వర్, దండు చంద్రయ్య, కొల్లె తిరుపతయ్య, కొల్లె కృష్ణయ్య, శారద రాముడు, కొల్లె బీరయ్య, చెన్నకైలాపు రాచూరి రాజు, చంద్రశేఖర్, మల్లయ్య, కాలిన బాలయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మాదాసి కురువలు హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. వినతిపత్రం సమర్పణ సందర్భంగా సంఘ సభ్యులు నినాదాలు చేస్తూ తమ హక్కుల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అనంతరం సంఘం నాయకులు మాదాసి కురువ, మాదారి కురువ సమాజానికి సరైన గుర్తింపు రావడమే కాకుండా, ఎస్సీ కుల పత్రాల ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందాలనే మా లక్ష్యం అని అన్నారు. వారు ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల్లో చైతన్యం పెంచి తమ హక్కుల సాధనలో ఐక్యతతో ముందుకు సాగాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు.

## ఖోఖో క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణం బిఎస్ఎన్ఎల్ గ్రౌండ్ లో గత 12 రోజులుగా శిక్షణ పొందిన ఖోఖో క్రీడాకారులకు గురువారం ఎలైట్ ఇండియా ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ యజమాన్యం హైదరాబాదులోని వారి కార్యాలయం లో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. మహబూబ్ నగర్ ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విలియం, ఆర్గనైజర్ గోకమళ్ళ రాజు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, పెద్దపల్లిలో జరిగే ఖోఖో సీనియర్ బాలుర, బాలికలు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు, ఎలైట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఎండి రమేష్ యాదవ్, ఎండీలు రాజేందర్, నగేష్, బాలరాజు, వెల్దండ మండల బిఆర్ఎస్ నాయకులు జంగిలి ఆనంద్, కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ డొక్కా లింగమయ్య, యాదగిరి తదితరులు ఉన్నారు.

## కబడ్డీలో రాష్ట్రస్థాయికి ఎన్నికైన అంబటిపల్లి హైస్కూల్ విద్యార్థిని అక్షిత



**లింగాల, సూర్య న్యూస్:** భారతదేశంలో ప్రాచీన క్రీడగా ప్రసిద్ధిగాంచిన కబడ్డీ క్రీడాలో అక్షిత నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎన్నికైనట్లు అంబటిపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో జరిగిన ఉమ్మడి జిల్లాల 69వ ఎస్జిఎఫ్ అండర్– 17 బాలికల విభాగం కబడ్డీ క్రీడలో లింగాల మండలం అంబటి పల్లి హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న డి అక్షిత నాగర్ కర్నూల్ జిల్లా తరపున పాల్గొని ప్రావీణ్యం కనబడుచుతూ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వెల్లడించారు. మెరుగైన రీతిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్న అక్షితను పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెఎం నిరంజన్,పీడీ నరేందర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

## వాసవి మాత ఆలయంలో కన్నుల పండుగగా లక్ష దీపోత్సవం, జ్వాలాతోరణం



**మక్తల్ సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో కార్తీక పౌర్ణమి రోజు లక్ష దీపోత్సవం, జ్వాలాతోరణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్వపాప హరణం కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణం కింద నుండి వెళ్లినచో మన పాపాలన్ని తొలిగిపోతాయని, అందరూ ఆరోగ్యంగా సుభిక్షంగా ఉంటారని, మహిళలు ఎంతో ఉత్సాహంగా ముగ్గులను శోభ సుజాత, భార్గవి, వీణ, నిరోషా, నిర్మల, కీర్తి, శ్రీలత, జ్యోతి, అశ్విని, అనూష, పార్వతి, శిరీష, సౌమ్య, పదకొండు రోజులు అద్భుతంగా ముగ్గులు వేశారు,ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజు మాత్రమే ఈ జ్వాలాతోరణ ఈ కార్యక్రమం చేయడం చాలా విశేషమని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా అధ్యక్షుడు కట్టా సురేష్ మహిళా సంఘం అధ్యక్షురాలు బోరిశెట్టి పద్మ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొరిశెట్టి భాస్కర్,ప్రముఖులు ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, యువజన సంఘము సభ్యులు, పురుషులు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## పెద్దపల్లిలో విద్యార్థులకు టై బెల్టు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం దాతలు బుగ్గ స్వామి, లలిత దంపతులు ఆధ్వర్యంలో సొంత డబ్బులు రూ. 20,000 వెచ్చించి 200 మంది విద్యార్థులకు టై, బెల్టులు, బ్యాడ్జీలు ఉచితంగా పంపిణీ చేశారు, దాత బుగ్గ స్వామి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉండాలన్న ఉద్దేశంతో పంపిణీ చేసినట్టు తెలిపారు, ఈ సందర్భంగా హెచ్ఎం కరుణ శ్రీ దాతలకు అభినందనలు తెలిపారు.

# నిర్లక్ష్యపు నీడలో పంచాయతీ భవనం

- మూడు సంవత్సరాలుగా పూర్తికాని పంచాయతీ భవనం
- తక్షణమే పంచాయతీ భవనాన్ని నిర్మించాలి
- ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి
- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని మన్నపురం గ్రామంలో పంచాయతీ భవనాన్ని కూలగొట్టి కొత్తగా నిర్మిస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు పూర్తి చేయకుండా అసంపూర్తిగా నిలుపుదల చేయడంతో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శిథిలావస్థకు చేరిన పంచాయతీ భవనాన్ని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మూడు సంవత్సరాలుగా పంచాయతీ భవన నిర్మాణం పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేశారని మరమ్మతుల కోసం పై కప్పును తొలగించారని వెంటనే భవన నిర్మాణం మరమ్మతులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమయ్యే పంచాయతీ భవనాన్ని నిర్మించకుండా నిధుల కొరతతో నిలుపుదల చేసి అసంపూర్తిగా వదిలేయడం పాలకులు మరియు అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. పంచాయతీ భవనం నిర్మాణం మరమ్మత్తులు కాకపోవడంతో అందులో కంపచెట్లు పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయని, దీంతో చేసేది ఏమీ లేక అద్దె భవనంలో పంచాయతీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. త్వరలోనే పంచాయతీ భవన నిలుపుదలపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం 309 మంది విద్యార్థులకు 6మంది టీచర్లు ఉండగా వీరిలో ఒకరు ప్రమోషన్ లో భాగంగా ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లడంతో మొత్తం 5మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని దీంతో విద్యార్థుల విద్యకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సరిపోవడం లేదని ఆర్టీఈ చట్టం ప్రకారం మొత్తం 11 మంది ఉపాధ్యాయులను నియమించాల్సి ఉండగా అట్టి స్థానంలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని, విద్యార్థులకు చదువుకు ఆటంకం లేకుండా ఉన్నతాధికారుల చర్యలు తీసుకొని 6 మంది ఉపాధ్యాయులను నియమించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను






బలవపేతం చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు ఇవ్వడమే కాని ఇలాంటి హామీలు నెరవేర్చకుండా ఉపాధ్యాయులను నియమించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. అలాగే విద్యార్థులకు వాష్ రూమ్ లకు తలుపులు లేవని, గ్రామంలో ఉన్న ఆకతాయిలు పాఠశాలకు సంబంధించిన సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారని తెలుపగా పాఠశాల విద్యార్థుల సమస్యలపై త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండల ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మునెప్ప, మండల నాయకులు సుదర్శన్, చిన్న రాముడు, ప్రేమ్ రాజ్, గొర్ల తిమ్మప్ప గ్రామ నాయకులు స్వామి, ఊరబాయి రాములు, దరెప్ప, కృష్ణ, ఆంజనేయులు, జయరాములు, రఘు, హనుమంతు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ కాంపిటీషన్ పోటీల నిర్వహణ

- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాత్లావత్ భాస్కర్



**అచ్చంపేట అర్బన్ సూర్యన్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 9న ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అచ్చంపేట పట్టణంలోని శ్రీ కాకతీయ హై స్కూల్లో అచ్చంపేట డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాత్లావత్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా నిర్వాహకులు మంతటి క్రాంతి కుమార్ తదితరులు మాట్లాడుతూ 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యాస రచనలో భాగంగా 1.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన 2. సమాజంలో అవినీతి నిర్మూలన 3.నేటి సమాజంలో యువత పాత్ర అనే అంశాలలో ఏదో ఒకటి తెలుగు లేదా ఇంగ్లీషు భాషలలో వ్రాయవచ్చని అలాగే ఐదవ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ లో భాగంగా భారతదేశ జాతీయ నాయకుల ఏదైనా ఒక చిత్రాన్ని గీయాలని తెలిపారు నేటి తరం విద్యార్థులకు చదువుతోపాటు సమాజం లో జరుగుతున్న సంఘటనల, వ్యవస్థల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులలో దాగివున్న అంతర్గత మేధాశక్తిని వెలికితీయడానికి ఈ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నామని అచ్చంపేట డివిజన్ పరిధిలో గలప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు 8885865053, 9666617020 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు కార్యక్రమంలో క్రాంతి కుమార్, రాజు, గోపాల్,నాగరాజు, రామస్వామి, నిరంజన్, తులసిరామ్, శ్రీను, రాఘవేందర్, గిరి యాదవ్, ముజీబ్ పాల్గొన్నారు

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు తరలి వెళ్లిన క్రీడాకారులు



**మక్తల్ సూర్య న్యూస్** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో సెప్టెంబర్ 22 నుండి 24 వరకు జరిగిన 44వ జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల క్రీడల్లో నారాయణపేటజిల్లా, మహబూబ్ నగర్ జిల్లా నుండి బాలబాలికలు జట్లు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు కే.శివకుమార్ కర్ని దీపిక మక్తల్ స్రవంతి మహబూబ్ నగర్ ఎంపికై, తెలంగాణ జట్టు తరఫున ఆడడానికి ఈ నెల 7 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ఘజియాబాద్ లో జరుగు జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఈనెల 5 న వరంగల్ నుండి తరలి వెళ్లినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. తెలంగాణ షూటింగ్ బాల్ బాల బాలికల జట్లకు 24 మందికి స్పోర్ట్స్ కిట్, క్రీడా దుస్తులను ఈ నెల 5 న వరంగల్ రైల్వేస్టేషన్లో రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షులు బి.గోపాలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య క్రీడా దుస్తులను అందజేసి వారిని అభినందించి ,జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకుఎంపికైన ,తెలంగాణ షూటింగ్ బాల్ బాలబాలికల జట్లను రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య, ఉపాధ్యక్షుడు బి.గోపాలం అభినందించారు.జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఆయా పాఠశాలల పీడీలు రజిని, బీ.రూప, లావణ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య ఆంజనేయులు, ఎస్. రమేష్ అభినందించారు.ఈ తెలంగాణ షూటింగ్ బాల్ బాలికల జట్టు కోచ్గా జి. శిరీష, బాలుర జట్టు కోచ్ గా బి .పవన్ కుమార్ వ్యవహరిస్తారని బి.గోపాలం తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**వంగూరు సూర్యన్యూస్:** సైబర్‌జాగ్రుతి దివాస్‌లోబాగంగా గురువారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పార్ట్ టైం జాబ్ ఫ్రాడ్ (చిన్నపనికి ఎక్కువ డబ్బు సంపాదించడం) నకలి ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ (తక్కువ పెట్టుబడితో అధిక డబ్బులు సంపాదించుకోవడం) వంటి మోసాలతో పాటు నకలి ( నకలి వెబ్సైటులను సృష్టించి మోసం చేయడం) వంటి వాటిపై విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించడం జరిగింది. ఇలాంటి సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌నెంబర్‌కు కాల్ చేయాలనీ సూచించడం జరింగింది.

## బిసి జేఏసి ఆద్వర్యంలో నల్ల కండువాలతో మౌన ప్రదర్శన



**కల్వకుర్తి సూర్యన్యూస్:** 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బిసి జేఏసి పిలుపు మేరకు గురువారం కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహాం వరకు నల్ల కండువాలతో మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జేఏసి నేతలు బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 42శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నేతలు సదానందం గౌడు, రాజేందర్, గోపాల్, బానుచందర్, జంగయ్య ,దామోదర్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, సైదుల్ యాదవ్, పాండు యాదవ్, రవి, రామ్ సాగర్ అమరేందర్, కృష్ణయ్య, సుధాకర్, సతీష్, రాజు, వీరస్వామి, ఎముక జంగయ్య, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రైతులకు అందుబాటులో వరి కొనుగోలు కేంద్రాలు



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండలంలో వరి ధాన్యం పండించిన రైతులకు అందుబాటులో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి తెలిపారు. గురువారం మండలంలో ఉన్న సూరారం, శేరి వెంకటపూర్, ఎల్లారెడ్డిపల్లి, చందాపూర్ ,విరాంపల్లి ,ఆచార్యపూర్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో ధనుంజయ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి ధాన్యం పండించిన రైతులు వరి ధాన్యం తేమ శాతం లేకుండా వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు సూచించారు. మండలంలో ఉన్న రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, ఐకెపి ఎపిఎం వనజ, ఐకెపిఎం సిసి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, గద్దె గూడెం నవీన్, రాజు నాయక్, రామ స్వామి, ఆశ్చర్య పూర్ వెంకటేశ్ యాదవ్, హనుమంతు యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి అఖిల్ నాయక్, దిలీప్ శర్మ, నర్సింలు, డీలర్ బాలకృష్ణయ్య, వెంకట్ రాములు, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

### - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్రఅంజయ్య ఆకస్మిక తనికి చేశారు. విద్యాధికారి ఎర్ర అంజయ్య గురువారం కళాశాలలోని అడ్మినిస్ట్రేటివ్ రికార్డ్, విద్యార్థుల హాజరు పట్టిక రికార్డ్స్, మార్కుల రికార్డ్స్, అటెండెన్స్ రికార్డ్స్. ఆయన పరిశీలించారు. ల్యాబ్‌ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల అధ్యాపకులకు ఒక్కొక్కరిని సిలబస్ వివరాలను అడుగుతూ, అన్ని వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. అన్ని రికార్డ్స్‌ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు వీలైనంత త్వరగా అన్ని సబ్జెక్టుల సిలబస్‌ను పూర్తి చేసి, విద్యార్థుల ఫిబ్రవరి నెల పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు 90 రోజుల ప్రణాళికను, రోజువారి క్యూస్షన్స్‌ను అధ్యాపకులు అమలుపరచాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ మీరు రెగ్యులర్గాగా కళాశాలకు రావాలని, మీకు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ కలదని, ఇంటర్ కమిషనర్ కంట్రోల్ రూమ్ లో పర్యవేక్షిస్తారని, రెగ్యులర్‌గా వచ్చి చదువుకొని కళాశాల రిజల్ట్ పెంచాలని, మీ భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని విద్యార్థులకు సూచించారు ఈసారి గతంలో కంటే మొదటి సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ సంఖ్యను పెంచినందుకు కళాశాల అధ్యాపకులను అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి, విద్యార్థుల స్టూడెంట్ కౌన్సిలర్ సి కృష్ణయ్య, అధ్యాపకులు, హనుమంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్, జాకీర్ హుస్సేన్, వెంకటలక్ష్మి, శిల్ప, విమలాదేవి కర్ణాకర్, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ

### - నాణ్యమైన భోజనాన్ని అందించాలి భోజన రికార్డులను పరిశీలించిన ఎమ్మార్వో బి నరేందర్



**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని ఉప్పేర్ ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ బి ఎం సంతోష్ కుమార్ ఆదేశానుసారం ఉప్పర్ లో ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్లో రాత్రి భోజనాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. భోజనానికి సంబంధించినటువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్కు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యతతో వండాలని వంటవారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించడం ద్వారా తెలుసుకున్నారు దేశ భవిష్యత్తు పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల బోధన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

# సమాచార హక్కు చట్టం, గ్రామ సభల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా పంచాయతీ అధికారి తరుణ్



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** గ్రామ స్థాయిలో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు గ్రామస్థాయి అధికారులు సమాచార హక్కు చట్టం, గ్రామ సభల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ సూచించారు.గురువారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి మాస్టర్ ట్రైనర్ పి. కృష్ణ గ్రామ సభల్లో పాల్గొనే గ్రామస్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా డి.పి.ఒ తరుణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. %శ్రీ%ఈ సందర్భంగా డి.పి. ఒ మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు ప్రతి నెల గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించడమే కాకుండా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగ సమాచార హక్కు చట్టం, గ్రామ సభల నిర్వహణ పై గ్రామ స్థాయి అధికారుల కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.చట్టాల పై పూర్తి అవగాహన చేసుకొని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు.లైన్ డిపార్ట్మెంట్ లు అయిన పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, నీటిపారుదల, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యా, వైద్య శాఖల నుండి 35 మంది గ్రామస్థాయి సిబ్బంది ఈరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.పదవి విరమణ పొందిన మాజీ జిల్లా పంచాయతీ అధికారి, ప్రస్తుత సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మాస్టర్ ట్రైనర్ కృష్ణ సిబ్బందికి గ్రామ సభల నిర్వహణ, సమాచార హక్కు చట్టం -2005 పై శిక్షణ ఇచ్చారు.శిక్షణ కార్యక్రమంలో లైన్ డిపార్ట్మెంట్ సిబ్బందితో పాటు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సహాయ కార్యనిర్వాహణ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల మంజూరు పట్ల హర్షం

**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నేడు నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయుల కొరతను దృష్టిలో ఉంచుకొని 320 మంది అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను తీసుకోవడానికి అనుమతి ఇవ్వడం పట్ల నారాయణపేట జిల్లా పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు ఎమ్మెల్సీకి రాష్ట్ర సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు వారు నారాయణపేటలో ఉపాధ్యాయుల కొరతను జిల్లాకు విచ్చేసిన విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి యోగితా రాణికి, డైరెక్టర్ నికోలస్ కు కలెక్టర్ కు, డీఈఓ కు విద్యాశాఖ అధికారులకు, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి దృష్టికి పలుమార్లు తీసుకొని పోవడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా అన్ని పరిశీలించి 320 అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను మంజూరు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఉపాధ్యాయులు వీరి సహాయంతో జిల్లాలో ఇంకా విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 నవంబరు 2025

## రాయిచెడు గ్రామంలో రెవెన్యూ దరఖాస్తుల రీ వెరిఫికేషన్



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** గత జూన్‌లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రీ% వెరిఫికేషన్ కార్యక్రమాన్ని రాయిచెడు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. మండల తహసీల్దార్ అద్దంకి సునీత స్వయంగా గ్రామానికి చేరుకుని ప్రజల నుంచి వచ్చిన వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటి పరిష్కారానికి తగిన సూచనలు చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో జి.పి.ఓలు రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మామిళ్ళపల్లి గ్రామంలో జి.పి.ఓ రాము ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం నాయక్, జి.పి.ఓలు సతీష్ కుమార్, రాము, పంచాయతీ కార్యదర్శులు పవన్ కుమార్, కళావతి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు. తరువాత తహసీల్దార్ అద్దంకి సునీత ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న విద్యా బోధన, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి సక్రమంగా కొనసాగేలా చూడాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఏస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్



**జడ్చర్ల సూర్య న్యూస్:** పీఏసీఎస్ బాదేపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్లకొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్ ప్రారంభించారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరకు ధాన్యం అమ్ముకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చేర్పర్సన్ జ్యోతి, జడ్చర్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ కోనేటి పుష్పలతా, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం , మజీ చైర్మన్ %వీ% జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాట్రపల్లి లక్ష్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ %దీ% సుదాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, వ్యవసాయ అధికారి గోపినాథ్, %జజూ% యాదగిరి పీఏసీఎస్ డైరెక్టర్లు జీవన్ గుండప్ప, %లా% చంద్రయ్య, %ణ% కృష్ణయ్య, అంజిబాబు అల్లాపురం నర్సింహ్మా రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ఖాజా అలిమొద్దీన్ నారాయణ రెడ్డి, లక్ష్మన్, వన్నం కృష్ణయ్య, యాదయ్య, యాకూబ్ సునిల్, అనుప కృష్ణయ్య, ఆనంద, రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు



**ధరూర్ సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఆవరణలో ఉద్యానశాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, మరియు సహకార శాఖల ఆధ్వర్యంలో సింగిల్ విండో కార్యాలయ ఆవరణలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్టు సింగిల్ విండో చైర్మన్ మహదేవమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.పామ్ ఆయిల్ కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఖర్చు చేస్తున్నందున దాన్ని తగ్గించుకునేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయన్నారు. కొద్దిపాటి పెట్టుబడితో రైతులు ఎక్కువ శాతం సబ్సిడీతో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వాలు సహకరిస్తున్న దరిమిలా, ఆసక్తి ఉన్న రైతులు మరియు ఇప్పటికే ఫామ్ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు కూడా తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి అధికారులతో నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జిల్లా సహకార అధికారి శ్రీనివాస్,పిఏసిఎస్ సిఇఒ రాజు, ఉద్యాన శాఖ డివిజన్ అధికారి యమ్. రాజశేఖర్, ఉద్యాన విస్తారణ అధికారులు మేగారెడ్డి, శివకుమార్, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ చంద్రశేఖర్ శశిధర్ గౌడ్, మేఘనాథ్, మంజునాథ్, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతిని అమలు చేయాలి

### - జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి
### - డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధ సైదులు



**అచ్చంపేట సూర్య న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయం పై డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ధ సైదులు మాట్లాడుతూ పోరాటం త్యాగం పురోభివృద్ధి లక్ష్యంగా దేశంలో యువత సమగ్ర అభివృద్ధితోపాటు నాందిగా నవంబర్ 1 నుండి 7 వరకు తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలో లుధియానా జిల్లాల్లో జరిగిన మొదటి మహాసభల్లో డివైఎఫ్ఐ ఏర్పడిందని వారు వెల్లడించారు. అప్పటినుండి ఇప్పటివరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని చదివిన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ 46 ఏండ్లుగా పోరాటాలు చేస్తుందని వారు అన్నారు ఏ దేశం అభివృద్ధి కావాలన్నా యువత శక్తి వినియోగించడం వల్లనే సాధ్యమైందని వారన్నారు. మరియు దేశంలోని అనేక సమస్యలపై నిరంతరం పనిచేస్తుందని వారు అన్నారు. కుల.మత ఉన్మాదులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందన్నారు మతం పేరుతో జరిగే రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తుందన్నారు దేశంలో పాలిస్తున్న ప్రభుత్వం యువకులకి యువతికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు యువతీ యువకులకు కల్పిస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను మర్చిపోయారని వారు విమర్శించారు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత విభజన చేస్తూ కాలయాపన చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ వ్యత్రేకించాలని వారు పిలుపునిచ్చారు. యువతలో ఉన్న ప్రతిభను బయట తీయడానికి డివైఎఫ్ఐ దేశమంతటా వివిధ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టి దేశమంత విస్తరించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు గిరిబాబు, ఉపాధ్యక్షులు శివ, కమిటీ సభ్యులు సంజు, సాయి, మల్లేష్, వెంకటేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధించినప్పుడే విద్యార్థుల నుండి మంచి ఫలితాలు పొందవచ్చునని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని మగ్దుంపూర్, సురాపూర్ పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అక్షరాస్యత శాతం పెంచడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. అందులో భాగంగా ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్టం చేయడానికి నిర్వహించిన శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. బోధన నైపుణ్యాలు మెరుగుపడితే పఠన లెక్కింపు, విశ్లేషణాత్మక ఆలోచన,సమార్థ్యాలు, విద్యార్థులు లక్ష్య నిర్ధారణ అలవాటు చేయాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా నూతన పద్ధతులను అవలంబించి విద్యార్థులు చదువులో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి జీవితంలో ప్రాథమిక విద్య కీలకమని, విద్యాబోధనలో నేర్చుకున్న మెలకువలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రతి ఒక ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యాబోధన చేయాలని, ఎస్సే వన్ మార్కులను అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు.

## పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీవో



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని మురహరి దొడ్డి ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపీడీవో కిషోర్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన సమయంలో బియ్యాంలో రాళ్లు,క్రిమి కీటకాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోని, మెనూ ప్రకారం తాజా కూరగాయలతో భోజనాన్ని రుచిగా వండాలని వంట నిర్వాహకులకు తెలిపారు. ముఖ్యంగా బియ్యం రవాణా విషయంలో నాణ్యత లేకుంటే వెంటనే తిరిగి గోదాంకు పంపించి నాణ్యమైన బియ్యం తెప్పించుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రతి రోజూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఆనంతరం పలు రికార్డులు రిజిస్టర్లను ఎంపీడీవో పరిశీలించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పాఠశాల బృందం ఎంపీడీవోను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు కుమారి, ఆకాంక్ష, పంచాయతీ కార్యదర్శి రాజు, కాంగ్రెస్ నాయకులు రాకేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల నిర్మూలనపై ఏబీవీపీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**ఐజ సూర్య న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అయిజ శాఖ ఆధ్వర్యంలో శ్రీకృష్ణఫంక్షన్‌హాల్లో మత్తు పదార్థాల మరియు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, విద్యార్థులు పాటించాల్సిన విలువలను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సీఐ టాటా బాబు , అయిజ ఎస్ఐలు శ్రీనివాసులు మరియు తరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మోటివేషనల్ స్పీకర్ రవీంద్రధీర, గద్వాల్ జిల్లా ప్రముఖ్ ఆంజనేయులు, జిల్లాకన్వీనర్ రఘువంశి సైతం పాల్గొన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ, మత్తుపదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, సామాజికంగా ఎదురయ్యే తీవ్ర నష్టాలను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని హితబోధ చేశారు. మోటివేషనల్ స్పీకర్ రవీంద్రధీర తమ ప్రసంగంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి విలువలతో కూడిన విద్య ఎంత ముఖ్యమో వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ వెంకటేష్, అయిజ నగర కార్యదర్శి శ్రీధర్, నగర సంయుక్త కార్యదర్శి నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకేష్, నగర కమిటీ సభ్యులు అరవింద్ రెడ్డి, విజయ్, రాఘవేంద్ర, శ్రీహరి, అశోక్, వేణు, రాకేష్, నిఖిల్, పరీక్ష, ఉమేష్, బన్నీ, వెంకటేష్, మధు తదితర ఏబీవీపీ నాయకులు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఏబీవీపీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులలో సామాజిక స్పృహ పెంచడానికి తమ వంతు కృషి చేస్తామని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి : జిల్లా ఎస్పీ డి. జానకి



**జడ్చర్ల సూర్య న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో సైబర్ జాగృక్ దివస్ కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. గురువారం జడ్చర్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు విస్తృతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ అనీ, పార్ట్ టైం ఉద్యోగాలు వంటి మోసపూరిత పద్ధతుల ద్వారా ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ళ పట్ల యువత జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు. అలాగే, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, బ్యాంకింగ్ సంబంధిత సైబర్ నేరాల గురించి కూడా వివరిస్తూ, ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులు వెంటనే www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబర్1930కి ఫోన్ చేసి లేదా %ఔష్ట్రఘ్రాజూజూ% 8712672222 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రావణ్, మార్కెట్ కమిటీ సభ్యులు, షి టీమ్, వ్యాపారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి

### - మాదాసి కురువ సంఘం మండల అధ్యక్షులు విజయ్ కుమార్



**బిజినపల్లి సూర్య న్యూస్ :** మాదాసి కురువలను ఎస్సీలుగా గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వాలని మాదాసి కురువ సంఘం మండల అధ్యక్షులు విజయకుమార్ కురువ ప్రభుత్వాన్ని కోరారు మాదాసి కురువలను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ గురువారం స్థానిక తాసిల్దార్ ఎండి మున్నూరుద్దీన్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదాసి కురువలు ఎస్సీలలో అంతర్లీనమైనదని పులగనులలో రాజ్యాంగ బద్దంగా మాదాసి కురువలు గుర్తించబడ్డారని కాబట్టి మాదాసి కురువలను ఎస్సీలుగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జయరాములు ఉపాధ్యక్షులు బాలరాజు ధర్మయ్య తదితరులున్నారు

## బీసీలకు న్యాయం చేయాలి

### - తొమ్మిదవ షెడ్యూల్‌లో చట్టబద్ధత కావాలని నిరసిస్తూ బీసీ సంఘాలు మౌన దీక్ష



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం అందించాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ, ఆ తీర్మానాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయం తెలిసిందే. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయానికి మద్దతు ఇవ్వకపోవడంతో బీసీ వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గురువారం అంబేద్కర్ విగ్రహం, బిపి మండల్, మరియు పూలే విగ్రహాలకు బీసీ సంఘాల నాయకులు పూలమాలలు విసి నిరసన వ్యక్తపరిచారు. పూలే విగ్రహం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్షనిర్వహించారు. బీసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 42 శాతం రిజర్వేషన్ నిర్ణయాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరిచి చట్టబద్ధత కల్పించాల అని కోరారు. కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, బెక్కం జనార్దన్, చంద్రకుమార్ గౌడ్, రమేష్, బిసి నాయకులు పాల్గొన్నారు.

## మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి



**కోయిలకొండ సూర్యన్యూస్:** తెలంగాణలో ఉన్న మాదాసి, మదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని మండల కేంద్రమైన కోయిలకొండ తాసిల్దార్ కార్యాలయంలో మండల తాసిల్దార్ రాజా గణేష్ కు మాదాసి, మాదారి కురువ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంచారజాతులైన మాదాసి, మాదారి కురువ లా మైనా మేము గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాము అట్టి వారిని గుర్తించి ప్రభుత్వం ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాసి, మాదారి కురువ మాబునగర్ జిల్లా అధ్యక్షులు బత్తుల మొగులయ్య, కురువ హనుమంతు, మహేష్ గౌని, అంజలి, రాములు, కురువ వెంకటయ్య, మణికొండ సాయిలు, వేముల నర్సింలు, శాంతప్ప, మల్లప్ప, తాటికొండ కృష్ణయ్య, బాలచందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



**కోస్గి సూర్య న్యూస్** కోస్గి లయన్స్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు. గురువారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి మండల పరిధిలోని సుమారు 40 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 24మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత ఆపరేషన్ల కొరకు ఏనుగొండ లోని రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ గౌడ్,బెజ్జు వెంకట్ రాములు, ట్రెజరర్. మాజీఅధ్యక్షులు పూర్ణచంద్రాయాదవ్,మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో సప్తశక్తి సంఘం కార్యక్రమం



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మాతృమండలి ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కే నిర్మల, ప్రవళిక, సంధ్య మాట్లాడుతూ కుటుంబ ప్రబోధన, పర్యావరణ పరిరక్షణ, నారీ శక్తి యోగధానం గురించి క్లుప్తంగా వివరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఉపాధి పనులపై రేపే ప్రజా వేదిక

**ఉండవెల్లి సూర్యన్యూస్:** మండలంలోని 2024. 25 సంవత్సరములో జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ లో భాగంగా శనివారం నాడు ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉండవల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. గురువారము మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోనూ సిఆర్పి లో పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన పూర్తయినట్లు వారు వెల్లడించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 8వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు ఉండవెల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజా వేదిక ద్వారా తమ సమస్యలను తమకు జరిగిన అన్యాయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ అధికారులు సిబ్బంది కూలీలు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. అందరి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని వారు కోరారు.

## కలెక్టర్‌ను సన్మానించిన మత్స్యకారులు



**గోపాలపేట సూర్య :** మండల కేంద్రంలోని చేపల మార్కెట్ ను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం జరిగే సంతలో చేపలను మార్కెట్లో నొ అమ్మేలా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు చేపల మార్కెట్‌కు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని తెలిపారు అనంతరం మత్స్యకార సంఘం అధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు కలెక్టర్‌కు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి లక్ష్మప్ప సంఘం సభ్యులు రాములు సాయిబాబు ఎస్ రాములు చంద్రయ్య వెంకటయ్య బక్కన్న బాలస్వామి శీను రాములు నిరంజన్ నరసింహ తదితరులున్నారు

## తహసిల్దార్ కార్యాలయం ముందు మాదాసి కురువల నిరసన



**అమరచింత, సూర్య న్యూస్:** మాదాసి కురువ, మదారి కురువలకు ఎస్సీ కుల పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింత తాసిల్దార్ కార్యాలయం ముందు మాదాసి కురువ, మా దారి కురువ సంఘాల ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసి కురువ, మాదారి కురువ అమరచింత మండల కమిటీ సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యా ఉపాధి ఉద్యోగ రంగాల్లో తమ కులస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వాపోయారు. గతంలో సీఎం. రేవంత్ రెడ్డి కొల్లాపూర్ సభలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణాలలో తమ సంఘం ఎస్సీ జాబితాలో ఉందని రెవెన్యూ అధికారులు తమకు కురువ ఉందని నేపంతో ఎస్సీ ధృవపత్రాలు ఇవ్వకుండా తమ కులస్తులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ గజిట్, ఎస్సీ కమిషన్ మెమో, కోర్టు ఆదేశాలను రెవెన్యూ అధికారులు పాటించి ఎస్సీ ధ్రువపత్రాలను జరిచేయాలని వారు కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ రవికుమార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటన్న, ధర్మపూర్ శీను, మంగ అంజి, రాజు, కురువ హరీష్, గోపి, రఘు, బీరప్ప, రామకృష్ణ, శివ, మహేష్, వెంకటేష్, మల్లేష్, నరసింహులు, మల్లప్ప పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉన్నది కేంద్ర ప్రభుత్వమే

### - జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** దేశంలో రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులకు అండగా ఉన్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయాలతో రైతులకు ఎంతో ఉపయోగం జరుగుతున్నదని అన్నారు. అన్ని పంటలకు ఇప్పటికీ మూడు సార్లు గిట్టుబాటు ధర పెంచిందని అన్నారు. సబ్సిడీపై ఎరువులు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను సర్వ నాశనం పట్టించిందని విమర్శించారు. అసలు విషయం తెలియక కొందరు కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వరి ధాన్యానికి గత రెండేళ్లలో రైతుల ఖాతాలో ఎంత మందికి 5 వందల బోనస్ జమ చేసిందో ప్రకటించాలని డిమాండ్ చేశారు. బోనస్ ను ఎగసి రైతులను ముంచింది రాష్ట్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు 10 వేల పరిహారం ఎంత మంది రైతులకు ఇచ్చారనీ ఇస్తే ప్రకటించాలని డిమాండ్ చేశారు. హామీలు తుంగలో తొక్కి రైతులను పోసం చేసిన కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం పై విమర్శలు చేయడం రైతులను పక్కదోవ పట్టించడమేనని అన్నారు. రైతులు ప్రజలు అన్ని వాస్తవాలు గుర్తిస్తున్నారని వారే కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. వాస్తవాలు మాట్లాడాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 నవంబరు 2025

## షీకి చెప్పండి - సేఫ్‌గా ఉండండి

### - జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గద్వాల్ సూర్య న్యూస్ :** జిల్లాలో మహిళల,బాలికల రక్షణకై పోలీస్ షీ టీమ్ ప్రత్యేక దృష్టి పెట్టి, తక్షణ స్పందనతో కాల్ చేసిన వారికి భరోసా, రక్షణ కల్పిస్తూ, ఆకతాయిలకు చెక్ పెడుతుందని, మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా షీ టీమ్ నంబర్ 8712670312 కు కాల్ చేసి సేఫ్ గా ఉండాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. గత నెల షీ టీం పని తీరును జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలను, బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీమ్ ప్రత్యేకంగా రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, స్కూల్స్, కాలేజ్ (విద్యాసంస్థల) వద్ద పబ్లిక్ ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను, బాలికలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన అక్టోబర్ నెలలో జిల్లా వ్యాప్తంగా షీ టీమ్ బృందం యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 16- అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 103- హాట్స్పాట్ ల తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అన్నారు. 02- పిటిషన్లు స్వీకరించి, 02-ఈ- పెట్టి కేసులు నమోదు చేసిందని, 13 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, 13 మందిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిందని తెలిపారు. ఆపద సమయంలో షీ టీమ్ ను సంప్రదించాలంటే 8712670312 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. షీ టీమ్ అవగాహన కార్యక్రమాలలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్రస్తుతం మహిళల పట్ల జరుగు నేరాలపై, చట్టాలపై, సైబర్ నేరాలపై మానవ అక్రమ రవాణా పై, సెల్ఫ్ డిఫెన్స్, టీ - సేఫ్, డయల్ 100, సోషల్ మీడియాలలో జరుగు నేరాలపై అవగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు

## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించండి

### - మార్కెట్ కమిటీ చైర్మెన్ సదా శివారెడ్డి ,వైస్ చైర్మన్ కే.హన్మంతు



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** వరికొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్దిపొందాలని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు.గురువారం నారాయణపేట విండో ఆధ్వర్యంలో పిపిసి సింగారం వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు వారి యొక్క ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2389/- సాధారణ రకం 2369/- సన్నరకం వడ్లకు క్వింటలకు 500/- రూపాయలు బోనస్ ఉన్నందున రైతులు అందరూ సంఘాలకే విక్రయించాలని తెలిపారు. గురువారం నారాయణపేట మండలం ఆపిరెడ్డిపల్లి, కోటకొండ గ్రామాల్లో వారి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ రైతులు బయట మార్కెట్ లో అమ్మి దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే గిట్టుబాటు ధర వస్తుందని,బోనస్ సైతం ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మెన్ కోణంగేరి హనుమంతు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు

## బాల్య వివాహం అనే సామాజిక సమస్యను అదిగమిద్దాం : శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్



**నారాయణ పేట టౌన్ సూర్యన్యూస్:** దేశ పౌరుల సామాజిక బాధ్యతగా భావించి, బాల్య వివాహాలు అనే సామాజిక సమస్యను అదిగమించాలని శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ పిలుపునిచ్చారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రం ఎస్.ఆర్ గార్డెన్‌లో పూజారులు, పాస్టర్లు, క్వాజీలు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు, ఫంక్షన్ హాల్ యజమానులు, సౌండ్ సిస్టమ్ యజమానులు, వంట మాస్టర్స్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాల్య వివాహ రహిత సమాజం కోసం కృషి చేయాలనీ, నారాయణపేట జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, బాల్య వివాహ రహిత జిల్లాగా మారుద్దమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్, సి.ఐ శివ శంకర్, ఎస్.ఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారులు శ్రీలత, నర్సింహులు, జిల్లా బాలల సంరక్షణ అధికారి కరిష్మ, అనిత, తిరుపతయ్య, నర్సిములు,కవిత, అశ్విని, సంతోష,విజయ్ కుమార్, శ్రవణ్ కుమార్, లక్ష్మణ్ నాయక్, బాల్ రాజ్, భారతి, ఏ.వీ.ఏ నరేష్, విజన్ సంస్థ ప్రతినిధులు రవికుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు

# మదాసి కురువ/ మదారి కురువకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయాలి

## - తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కుల సంఘం నాయకులు



**లింగాల, సూర్య న్యూస్:** మాదాసి కురువ/ మాదరి కురువకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయు ప్రక్రియలో ఎస్సీచట్టాన్ని అనుసరించి ఇబ్బందులు లేకుండా కుల పత్రాలు జారీ చేయాలని తెలంగాణ మదాసి కురువ / మదారి కురువ సంక్షేమ సంఘం మండల నాయకులు గురువారం లింగాల తాసిల్దార్ పాండు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షులు బన్నే రాజు, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య మాట్లాడుతూ మాదాసి కురువ, మాదారి కురువకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. మమ్ములను సాధారణంగా ప్రజలు గ్రామాలలో మదాసి కురువ /మదారి కురువకు బదులుగా కురువ అనే పేరు తో పిలుస్తారని గుర్తు చేశారు. ప్రభుత్వ గజెట్లలో కూడా కురువ అనే కులము ఏ ఇతర వెనుకబడిన తరగతుల కులాలకు సంబంధం లేదని ఈ కులము మదాసి కురువ / మదారి కురువ (ఎస్సీ)లో అంతర్లీనమై ఉన్నదని స్పష్టం చేయుచున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో రాజ్యాంగం ద్వారా గుర్తించబడిన కులాలలో మదాసి కురువ / మదారి కురువ ఎస్సీ జాబితాలో ఉంది కానీ కురువ పేరుతో ఏ కులము జాబితలో లేదన్నారు.గతంలోఎస్సీ కులస్తులమైన మాకు రెవిన్యూ అధికారులు తప్పుగా కురువ పేరుతొ బిసి కులపత్రాలు జారీ చేసి మాకు తీరని అన్యాయం చేసారని వాపోయారు. మాయొక్క పూర్వీకుల నిరక్షరాస్యత మరియు గొర్రెల కాపరులుగా వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ జీవనం కొనసాగించటం మూలంగా చాలా కాలం పాటు రెవిన్యూ అధికారులు చేసిన తప్పిదాన్ని గుర్తించలేక పోయామని వాపోయారు. జరిగిన అలాగే జరుగుతున్నా తప్పిదాన్ని కులపెద్దలు గుర్తించి మాకు న్యాయం చేయాలనీ ప్రభుత్వానికి కోరినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండ పోవడంతో ఎస్సీకమీషన్ సంప్రదించినట్లు వెల్లడించారు.జాతీయ ఎస్సీకమీషన్ సిఫార్సుల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కురువ అనబడే కులం వారికి మదాసి కురువ / మదారి కురువ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని స్పష్టంగా పేర్కొనటం జరిగిందన్నారు. ఈ మధ్యనే తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కోల్లాపూర్ బహిరంగ సభలో మహబూబ్నగర్ జిల్లాలో మదాసి కురువలు ఉన్నారని వారికి కుల పత్రాలు జారీ చేయటంలో అన్యాయం జరిగిందని వారికి కుల పత్రాలు జారీ చేసి వారి పిల్లల విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నట్లు గుర్తు చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను నివారిస్తూ మదాసి కురువ మాదారి కురువకు కులత్రాలు జారీ చేయుటలో ఎలాంటి అవరోదాలు కల్పించకుండా ఎస్సీకుల ధృవీకరణ పత్రాలు జారీ చేయగలరని కోరుతూ తహసీల్దార్ పాండునాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మదాసి కురువ / మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బన్నే రాజు,రాయవరం, కెసి తాండ మాజీ సర్పంచులు మల్లయ్య,మల్లేష్,సురేష్, రాముడు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట కట్టిన చర్యలు

## - డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - వైద్యులు భవిష్యత్తులో సింపతితో కాకుండా ఎంపతితో వైద్యం చేయాలి

## - ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,డ్రగ్స్,గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గురువారం విద్యార్థులకు డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యాంటీ ర్యాగింగ్ యాక్ట్, పోక్సో,చట్టం, సైబర్ నేరాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టౌన్ ఎస్సై శ్వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని సీనియర్స్ జూనియర్స్ పట్ల ర్యాగింగ్ కు పాల్పడటం చట్టాన్ని అతిక్రమించి నట్లే అవుతుందని అన్నారు. ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఎవరైనా ఇలాంటి చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వైద్యులు భవిష్యత్తులో తమ సేవలను అందించే సమయంలో "సింపతీతో కాకుండా ఎంపతీతో" వైద్యం చేయాలని సూచించారు. రోగుల సమస్యలను అర్థం చేసుకొని, మానవత్వంతో వ్యవహరించడమే ఒక వైద్యుని నిజమైన బాధ్యత అని తెలిపారు. అలాగే సమాజంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణా మాలు, వాటిని నియంత్రించడంలో విద్యార్థులు మరియు వైద్యుల పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఎన్‌డీపీఎస్ చట్టం, పోక్సో చట్టం, యాంటీ ర్యాగింగ్ యాక్ట్ వంటి చట్టాల ఉద్దేశ్యాలను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. చట్ట ఉల్లంఘనల పట్ల అవగాహన పెంచడం ద్వారా సమాజంలో సురక్షిత వాతావ రణం నెలకొంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసు, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజా సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. సంపత్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా. కిరణ్ ప్రకాష్, రూరల్ ఎస్సై రాముడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డామేకర్ దంపతుల దాతృత్వం


## - లక్ష్మీపల్లి పాఠశాలలకు కూల్ వాటర్ క్యాన్‌ల బహుకరణ

## - అభినందించిన పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం విశ్రాంత ఉపాధ్యాయులు డామేకర్ కమల్ రాజు, మహా దేవి దంపతులు లక్ష్మీపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలకు కూల్ వాటర్ క్యాన్ లను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తాగునీటి సదుపాయం నిమిత్తం కూల్ వాటర్ క్యాన్ లను అందించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవల స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేసిన డామేకర్ కమల్ రాజు ఆయన సతీమణి మహాదేవిలతో కలిసి తమ స్వంత ఖర్చుతో లక్ష్మీ పల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు 20 లీటర్ల సామర్థ్యం కలిగిన 6 కూల్ వాటర్ క్యాన్ లను గురువారం ఉచితంగా అందజేసి పేద విద్యార్థులపై తమ ఉదారత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిఆర్‌టియుటిఎస్ సీనియర్ నేత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకుప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు స్వచ్ఛంద సంస్థలు, విద్యాభిమానులు, దాతలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఒక్కొక్క పాఠశాలకు మూడు వంతున రెండు పాఠశాలలకు 20 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆరు కూల్ వాటర్ క్యాన్ లను ఉచితంగా అందజేసిన విశ్రాంత ఉపాధ్యాయులు డామేకర్ కమల్ రాజు, మహాదేవి దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల హెచ్‌యంలు కెకె శ్రీనివాస్, ఎస్.కల్పన, ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి ,విజయ లక్ష్మీ, ఎ.చంద్ర శేఖర్, కె.మురళీధర్, దోమ శంకర్, ఆశ్ర ఖాద్రి,మదన్ మోహన్, కావాలి సుజాత, ఆఫీస్ సబార్డి నేటర్ అహ్మద్ బిన్ ఇసాక్, మాజీ ఉప సర్పంచ్ నాగేష్ గౌడ్, గ్రామ పెద్దలు యం.రామిరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## పాతపేట హనుమాన్ మందిరంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**ఊట్కూర్ సూర్య న్యూస్:** ఊట్కూర్ మండల కేంద్రంలోని పాతపేట హనుమాన్ మందిరంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేకపూజలు, కార్తీక దీపోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తుల రద్దీ పెరిగి, సాయంత్రం దేవాలయ ప్రాంగణం వేలాది దీపాలతో ప్రకాశవంతమైంది. కార్యక్రమంలో భాగంగా హనుమంతుడికి అభిషేకం, అర్చనలు, హారతులు నిర్వహించగా, భక్తులు సాంప్రదాయ వేషధారణలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం విశేషం. మహిళలు, చిన్నారులు కార్తీక దీపాలు వెలిగించి భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. కార్తీక మాసంలో దీపం వెలిగించడం వల్ల కుటుంబానికి శాంతి, ఐశ్వర్యం కలుగుతుందని పెద్దలు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కనిపించిన దీపాల అందాలు భక్తులను, సందర్శకులను ఆకట్టుకున్నాయి.

## ఎంపీడీవోకు సన్మానం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల నూతన ఎంపీడీవోగా ఇటీవల కిశోర్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురు వారం మురహారి దొడ్డి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాకేష్ ఎంపీడీవో ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందజేసి మండల అభివృద్ధి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, సిద్దిరాములు, మణి వర్ధన్, ఇంచార్జీ ఎపీఓ గౌస్,ఆశా వర్కర్ నందిని తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర కో ఆర్డినేటర్



**కోస్గి సూర్యన్యూస్:** పుట్టుకతోఅంగవైకల్యం కలిగిన చిన్న పిల్లలకు ఫీజియోథెరపి ద్వారా చికిత్స అందించేందుకు కృషి చేస్తుమమని రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ జోసెఫ్ అన్నారు.గురువారం కోస్గి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సందర్శించారు.ఈసందర్బంగా ఆయన ఫిజియోథెరపి ద్వారా చికిత్స అందిస్తున్న పిల్లలను పరిశీలించారు. భవిత సెంటర్‌లో సుమారు 15 మంది చిన్నారులకు ఫిజియోథెరపి చేస్తున్నామని వైద్యులు మల్లేష్ తెలిపారు. అంగవైకల్యం కలిగిన వారికి భవిత సెంటర్ లో మాస్క్యులర్ డిస్ట్రోపి, పోలియో, సెరిబ్రల్ పాల్సి వంటి వ్యాధులకు ఫిజియోథెరపీతో చికిత్స అందిస్తున్నామని ఆయన అన్నారు. మానసిక వికలాంగులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈసందర్బంగా జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్,మండల విద్యాధికారి శంకర్ నాయక్, నిరంజన్, యాదయ్య శెట్టి,మండల ఎంఆర్ సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

### - ఏడుగురు అరెస్టు 20612 నగదు స్వాధీనం



**బిజినపల్లి సూర్య న్యూస్ :** పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలపడంతో సిబ్బందితో అక్కడికి వెళ్లి పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు వారి వద్ద 20612 నగదు మరియు రెండు బైకులు ఒక ఆటో 7 సెల్ ఫోన్ లను సీజ్ చేసినట్లు తెలిపారు

# కుల ధ్రువీకరణ పత్రాలు ఎప్పుడు ఇస్తారు సారు



**రాజోలి సూర్య న్యూస్:** మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీకమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయకుండా రెవెన్యూ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా మరియు అమానవీయంగా వ్యవహరిస్తున్నారని సంఘం తీవ్రంగా ఆక్షేపించింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం విజ్ఞప్తిచేస్తూ రెవెన్యూ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి మాటలకు గౌరవం ఇచ్చి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు తక్షణం జారీ చేయాలని కోరుతున్నారు అలాగే కులపత్రాల జారీని కొనసాగించకపోతే మదాసి కురువ మదారి కురువ సంఘం ఉద్యమం మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించింది లేనిచో ఈ నిర్లక్ష్యం వలన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం రెవెన్యూ అధికారుల పైనే మిగులుతుందని సంఘం స్పష్టం చేసింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో కొల్లాపూర్ సభలో రెవెన్యూ అధికారులు కలెక్టర్లు సభా వేదిక పైనే ఉన్న సమయంలో మదాసి కురువలు మదారి కురువలు విద్యలో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని తమ ఆకంక్షను వ్యక్తం చేసిన విషయం అందరికి తెల్సిందే అయితే ముఖ్యమంత్రి ఆశయానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు మౌనం ప్రదర్శించడం ఆందోళనకర విషయం స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీ కమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటానికి సిద్ధంగా ఉన్న మదాసి కురువ సంఘాలు జిల్లా ప్రధాన కర్యదర్శి గడ్డం తిప్పణ్ణ నారాయణ పెట నియోజకవర్గం అధ్యక్షులు సింగారం కె హన్మంతు ఉప్పధ్యక్షులు మాలె నర్సింహా గౌరవ అధ్యక్షులు వెంకటప్ప ప్రధాన కార్యదర్శి సింధు అమ్మ కోళ్ళ నర్సిమ్మా మడల అధ్యక్షులు భైయిరం కోండ వెంకటప్ప గ్రామ అధ్యక్షులు రమేష్ అది రెడ్డి మలెష్ కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు

# దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు

### - సంజాపూర్‌లో ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ గైక్వాయిడ్ వైభవ్ రఘునాథ్



**కల్వకుర్తి సూర్య న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్‌లో బుధవారం సాయంత్రం ముగ్గురు వ్యక్తులపై జరిగిన దాడి ఘటన స్థలాన్ని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాయిడ్ వైభవ్ రఘునాథ్, డిఎస్పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ సంజాపూర్ గ్రామానికి చెందిన గుర్రం జంగయ్య, అలివేలు పెద్ద కుమారుడు మల్లేష్ వివాహేతర సంబంధంతో మరో మహిళతో వెళ్లిపోయాడు. ఈ క్రమంలో నిత్యం ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. మల్లేష్ లేకపోవడంతో అతడికి వచ్చే 60 గుంటల భూమిని కోడలు శిరీషపై రిజిస్ట్రేషన్ చేసేందుకు అత్తమామలు నిర్ణయించారు. 30 గుంటల భూమిని శిరీషపై రిజిస్ట్రేషన్ చేశారు. మరో 30 గుంటల భూమి కోసం రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే శిరీష అన్నదమ్ములు శివ, ప్రశాంత్ లు మరో నలుగురు స్నేహితులతో కలిసి బుధవారం సాయంత్రం రెండు బైకులపై సంజాపూర్ లోని వారి వ్యవసాయ పొలం వద్దకు వచ్చి మల్లేష్ తల్లిదండ్రులు జంగయ్య, అలివేలు, తమ్ముడు పరమేశ్ లపై గొడ్డలి, కర్రలతో దాడి చేశారు. దాడిలో ముగ్గురికి తీవ్రంగా గాయాలు అయినట్లు ఎస్పీ గైక్వాయిడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. దాడిలో పాల్గొన్న ఆరుగురు నిందితులలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామని, మరొకరు పరారీలో ఉన్నారని అతడి కోసం గాలిస్తున్నామని ఎస్పీ వెల్లడించారు. దాడి చేసిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేశామని, కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు, గతంలో మల్లేష్ పై వివాహేతర సంబంధం కేసు నమోదు అయిందని చెప్పారు, గాయపడిన ముగ్గురిలో జంగయ్య పరిస్థితి విషమంగా ఉందని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు, ఎస్పీ వెంట సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విద్యార్థి దశే భవిష్యత్తుకు బంగారు పునాది : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**గోపాలపేట సూర్య :** విద్యార్థులు జీవితంలో ఎదగాలంటే ఉన్నత స్థాయి లక్ష్యాలను ఎంచుకోవాలని అప్పుడే భవిష్యత్తుకు బంగారు పునాది అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు మండల పరిధిలోని బుద్ధారం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు అంశాల పైన అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవిద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను ఎంచుకోవాలి ఆ లక్ష్యాలను చేరుకోవడానికి కఠోరమైన దీక్ష క్రమశిక్షణతో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన అన్నారు విద్యార్థి దశలో చెడు అలవాట్లకు బానిస కావద్దని మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని విద్యార్థి దశలో క్రమశిక్షణ నైతిక విలువలు చదువుపై దృష్టి పెట్టడం వల్ల ఉన్నత భవిష్యత్తు సాధ్యమని తల్లిదండ్రులు పిల్లలను చదివించడంలో పడుతున్న కష్టాన్ని ఎప్పుడు గుర్తించుకోవాలని తెలిపారు సమాజంలో ఉన్న రుగ్మతలు నుండి దూరంగా ఉండి తమలక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో రచయిత హెచ్ రమేష్ బాబు బుద్ధారం మాజీ సర్పంచులు అచ్యుత రామారావు జాంప్లా నాయక్ విశ్వవాణి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పులియ నాయక్ విష్ణు డాక్టర్ పి శేఖర్ ఉపాధ్యాయులు గ్రామస్తులు ఉన్నారు

# అధికారుల నిర్లక్ష్యం: మైలోనిగడ్డ కాలనీలో నరకయాతన!

### - పన్నులు కట్టినా పట్టించుకోరా? కాలనీవాసుల ఆగ్రహం



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని అయిజ మున్సిపాలిటీకి చెందిన మైలోనిగడ్డ కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ప్రజలు అన్ని రకాల పన్నులు సక్రమంగా చెల్లిస్తున్నప్పటికీ, కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మైలోనిగడ్డ కాలనీకి వెళ్లే ప్రధాన మట్టిరోడ్డు అధ్వానంగా తయారైంది. ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు, ఈ రోడ్డు పూర్తిగా గుంతలతో నిండి బురదమయంగా మారిపోతోంది. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఈ దారి గుండా వెళ్లడానికి నానా కష్టాలు పడుతున్నారు. ఈ బురద రోడ్డుపై పలుమార్లు వాహనాలు కిందపడి, ప్రయాణికులు గాయాలపాలైన ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి.కాలనీవాసులు మున్సిపాలిటీకి నల్లపన్ను (నీటి పన్ను), ఇంటి పన్ను వంటి అన్ని బకాయిలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. అయితే, తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులు మాత్రం స్పందించడం లేదని వారు మండిపడుతున్నారు.పన్నుల బకాయిలు పేరు చెప్పి నల్ల కనెక్షన్లు కట్ చేయడం, ఇళ్లు సీజ్ చేయడం వంటి చర్యలను మాత్రం అధికారులు వెంటనే చేపడుతున్నారు. కానీ, ప్రాథమికమైన ప్రజా సమస్యల పట్ల మాత్రం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. ఇది కేవలం పన్ను వసూళ్లకే పరిమితమైన మున్సిపాలిటీయా?" అని కాలనీవాసులు మున్సిపల్ అధికారుల ద్వంద్వ వైఖరిని తీవ్రంగా నిరసిస్తున్నారు.క్షేత్రస్థాయిలో ప్రజలు పడుతున్న ఇక్కట్లను దృష్టిలో ఉంచుకొని, మైలోనిగడ్డ కాలనీలోని ప్రధాన మట్టిరోడ్డును వెంటనే మరమ్మతు చేయాలని కాలనీ ప్రజలు మున్సిపల్ ఉన్నతాధికారులను, జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నారు. వాహనాలు సురక్షితంగా తిరిగేందుకు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 నవంబరు 2025

## అథ్లెటిక్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**మహబూబ్‌నగర్ క్రీడలు సూర్యన్యూస్:** ఎస్‌జిఎఫ్ అండర్ 14 మహబూబ్నగర్ జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్స్ ను గురువారం డీ ఎస్ ఏ స్టేడియం గ్రౌండ్స్ లో నిర్వహించారు.మహబూబ్ నగర్ జిల్లా నుంచి 600 మంది బాల ,బాలికలు పాల్గొన్నారని జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ జిల్లాలో సెలక్షన్ అయిన క్రీడాకారులు ఉమ్మడి జిల్లాలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వేణుగోపాల్ ,జగన్మోహన్ గౌడ్ ,ఆనంద్ కుమార్ ,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాలి

### - పియుబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** గురువారం ఎంఆర్‌పిఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాలమూరు యూనివర్సిటీకి విచ్చేసి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ చలో ఢిల్లీ పిలుపునిచ్చినారు. దీంట్లో భాగంగా పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప కార్యవర్గ సభ్యులు మందకృష్ణ మాదిగను సన్మానించి బీసీలకు 42శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు న్యాయబద్ధమైన టువంటి డిమాండ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తమ పాత్ర క్రియాశీలకంగా ఉండాలంటూ విన్నవించారు. మందకృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించి తమ వంతు పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ అధ్యాపకులు లా కాలేజ్ ప్రిన్సిపల్ భూమయ్య, తెలుగు శాఖ అధ్యాపకులు రవీందర్ గౌడ్, డాక్టర్ గాలెన్న, నాన్ టీచింగ్ అధ్యక్షులు రామ్మోహన్ జి,సురేష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్, హరిచంద్ర, ఉపేంద్ర, నరేందర్ పాల్గొన్నారు.

## మహిళా అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహిళా అదృశ్యమైన సంఘటన కాకర్లపహాడ్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన కృష్ణవేణి(23)కి మూసాపేట్ మండలం, వేముల గ్రామానికి చెందిన తోట యాదయ్యతో వివాహం జరిగింది.కాగా గత రెండు నెలల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి కృష్ణవేణి వెళ్ళిపోయింది. ఈనెల 5వ, తేదీన యాదయ్య,కృష్ణవేణి కుటుంబ సభ్యులకు పెద్ద మనుషులతో మాట్లాడి కృష్ణవేణిని కాపురానికి తీసుకెళ్తానని వాళ్ల అన్న మల్లేష్ కు చెప్పగా, అందుకు మల్లేష్ మా చెల్లెలు కృష్ణవేణి ఈనెల 3వ,తేదీన ఎవరో గుర్తుతెలియని వ్యక్తితో వెళ్లిపోయిందని చెప్పడం జరిగింది. దీంతో యాదయ్య గురువారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## మొక్కజొన్న క్వింటాకు రూ.2,131

**నవాబుపేట్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు గురువారం 4,114 మొక్కజొన్న బస్తాలు వచ్చినట్లు, క్వింటాకు గరిష్టంగా రూ.2,131ధర పలకగా, క్వింటాకు కనిష్టంగా రూ.1,503ధర, మధ్య రకానికి క్వింటాకు రూ.1,856 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

## సైబర్ నేరస్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### - సైబర్ క్రైమ్ ఇంచార్జ్ ఎస్ ఐ రమాదేవి



**సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ, సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కొద్దిపాటి అవగాహనతో వాటి నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్ ఆఫర్లు, లింకులు, వాట్సాప్ ద్వారా వచ్చే ఏపీకె ఫైల్స్ పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.తెలియని లింకులు ఓపెన్ చేస్తే మొబైల్ హ్యాక్ అయ్యే ప్రమాదం ఉండి, వ్యక్తిగత డేటా, బ్యాంక్ వివరాలు లీక్ కావచ్చని హెచ్చరించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. ప్రస్తుత కాలంలో లోన్ యాప్ మోసాలు ఎక్కువవుతున్నాయని, అవి పూర్తిగా దూరంగా ఉండాలని రమాదేవి సూచించారు. ఎటువంటి యాప్‌లను నమ్మి డబ్బులు పెట్టకూడదని, వ్యక్తిగత వివరాలు పంచకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మదన్మోహన్, సైబర్ క్రైమ్ టీమ్ సభ్యులు రవికుమార్, తేజస్విని, విమెన్ ఎంపవర్‌మెంట్ అధికారి ఉమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ల డ్రైవింగ్ పై తల్లిదండ్రులకు పోలీసుల కౌన్సెలింగ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం తల్లిదండ్రులు, మైనర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ పిల్లల చేత వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని తెలిపారు. వారు అవగాహనలేమితో డ్రైవింగ్ చేసి ఇతరులకు కూడా ఇబ్బందులు కలిగించి రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని మళ్లీ రిపీట్ అయితే తల్లిదండ్రులు చట్ట ప్రకారం జైలుకు పంపించడం జరుగుతుందని సూచించారు. అలాగే, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు ఇలాంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు

## పియుతో వర్ష బయో సైన్స్ ఒప్పందం

### - ఎంఓయూతో యువతకు ఉద్యోగ అవకాశాలు



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్ :** గురువారం పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలనా భావనంలో వర్ష బయోసైన్స్ మరియు టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జాన్ పీటర్ ,ప్రొఫెసర్ టీ. వి రావు పాలమూరువిశ్వవిద్యాలయం ఉపాకులపతి ప్రొఫెసర్ జి. ఎన్. శ్రీనివాస్ సమక్షంలో రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి. రమేష్ బాబు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ ఎంఓయూ రీసెర్చ్, ప్రాక్టికల్ జ్ఞానం, అగ్రి బయోటెక్ లో విద్యార్థులు మరియు రీసెర్చ్ స్కలర్స్‌కి చాలా ఉపాయగపడుతుంది అని ప్రొఫెసర్ జి.ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రొఫెసర్ జి ఎన్.శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ జ్ఞానం, రీసెర్చ్‌లో పరిజ్ఞానము కలిగిన వారికీ కంపెనీస్ పిలిచి మరి ఉద్యాగాలు ఇవ్వడానికి ముందుకొస్తున్నాయి అని అన్నారు. భవిషత్తులో మరిన్ని కంపెనీస్ పాలమూరు విశ్వవిద్యాలయంతో ఎంఓయు కుదుర్చుకోవడానికి ముందుకొస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమములో యూనివర్సిటీ పి జి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి ,అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్. కిషోర్ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు.

## వీల్ చైర్ అందజేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తి




**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవ అధికార సంస్థ ఇన్చార్జి చైర్మన్ కళ్యాణ్ చక్రవర్తి గురువారం కోర్టు ప్రాంగణంలో పిఎల్‌వి సహకారంతో వీల్ చైర్ ను లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత న్యాయ సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ప్రతి ప్రతి ఏటా నవంబర్ 9న దేశవ్యాప్తంగా జరుపుకునే లీగల్ సర్వీసెస్ డే ఈ సందర్భంగా వీల్ చైర్ అందజేయడం అభినందనీయమన్నారు. లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమాలు జిల్లా కోర్టు ప్రాంగణంలో జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ అవగాహన, వారి హక్కుల గురించి తెలియజేయడం ప్రధాన లక్ష్యంగా న్యాయ సేవా అధికార సంస్థ పని చేస్తుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పి. డి.జానకి పాల్గొని లోక్ అదాలత్ కు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. న్యాయమూర్తులు శ్రీదేవి, రాధిక, రవి శంకర్, డి.ఎస్.పి రమణారెడ్డి, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ క్రికెట్ లీగ్‌కు జిల్లా క్రీడాకారులు : ఎన్‌సీఎల్‌లీగ్‌లో ముగ్గురికి చోటు




**పాలమూరు సూర్య న్యూస్:** నేషనల్ క్రికెట్ లీగ్ (ఎన్ సీ ఎల్)కు జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు క్రికెట్ క్రీడాకారులు ఎంపికయ్యారు. హైదరాబాద్ లోని మొయినాబాద్ లోనీ క్రికెట్ మైదానంలో బుధవారం జరిగిన సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి ప్రాబబుల్స్ మ్యాచ్ ల్లో షేక్ ఫర్హాన్, మహమ్మద్ ముర్తుజా అలీ, జి.శ్రేయాన్ మెరుగైన ప్రతిభ కనబరిచి అండర్-12 విభాగంలో ఎన్ సీ ఎల్ లీగ్ లో చోటు దక్కించుకున్నారు. వీరు త్వరలో గోవా, హైదరాబాద్ లో జరిగే ఎన్ సీ ఎల్ లీగ్ వేలంలో పాల్గొననున్నారు. 'షేక్ ఫర్హాన్ గత మూడేళ్ల నుంచి బ్యాట్స్ మెన్ గా ప్రతిభ కనబరుస్తున్నాడు. ఏడేళ్ల వయస్సులో క్రికెట్ శిక్షణ ప్రారంభించడం విశేషం. జిల్లా కేంద్రంలోని బ్రదర్ హుడ్ క్రికెట్ క్లబ్ లో గత రెండేళ్ల నుంచి కోచ్ ముఖ్తార్ వద్ద ప్రత్యేక క్రికెట్ శిక్షణ తీసుకుంటున్నాడు. అదే విధంగా మహ్మద్ ముర్తుజా అలీ బౌలర్ గా గతేడేళ్లు గా రాణిస్తున్నాడు. జి.శ్రేయాన్ వికెట్ కీపర్, బ్యాట్స్ మెన్ గా ఆడుతున్నాడు. ప్రస్తుతం పెవిలియన్ క్రికెట్ క్లబ్ లో శిక్షణ తీసుకుంటున్నాడు. వీరి ఎంపికపై ఆయా క్లబ్ ల కోచ్ లు ఎండి. రియాజుద్దీన్, , ముఖ్తార్ , నవాజా షా లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ సీ ఎల్ లీగ్ లో ప్రతిభచాటాలని ఆకాంక్షించారు.

## మదనాపురం మండలంలో వివిధ గ్రామాలలోవరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మదనాపురం సూర్య:** మదనాపురం మండలంలోని వివిధ గ్రామాలలో నెల్విడి, నర్సింగాపూర్, కొన్నూర్ గ్రామాలలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో వానకాలం (ఖరీఫ్) సీజన్ 2025-26 సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వరి కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ నాయకురాలు, ఆయా గ్రామాల ప్రజలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఊట్కూర్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి : మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ నుండి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు నారాయణపేటకు చదువుల కోసం ప్రయాణిస్తుండగా, బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ఉదయం ఊట్కూర్ బస్టాండ్‌లో విద్యార్థులు బస్సులను ఆపి నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గమనించిన మాజీ సర్పంచ్ ఎం. భాస్కర్ తక్షణమే విద్యార్థులను కలిసి సమస్యను తెలుసుకొని, వారిని నారాయణపేట డిపో మేనేజర్‌ను కలిసి సమస్య పరిష్కారం కోసం తీసుకువెళ్లారు. విద్యార్థులు డిపో మేనేజర్‌కు మెమోరాండం సమర్పించగా, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తప్పకుండా సమయానికి రెండు బస్సులు నడిచే విధంగా చర్యలు తీసుకుంటామని డిపో అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాలలకు వెళ్లే అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు. బస్సుల సమయపాలనకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పోరుగు మండల ప్రాంతంలోనే కళాశాలలు

### - మండలంగా ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఇంటర్ విద్యకు దూరం

### - జాతీయ రహదారిపై ఏబీవీపీ నాయకులు ధర్నా



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంగా ఏర్పాటయి దాదాపు 12 సంవత్సరాలు ఐతున్నప్పటికీ ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు కోసం ఎన్నో సంవత్సరాల కాలం పడుతూనే ఉంటుంది అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గురువారం రోజున అంతర్జాతీయ రహదారి పై ఇందిరా గాంధీ చౌరస్తా దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో గల విద్యార్థులు పై చదువులు చదువుకోవడానికి పక్క మండలాలకు వెళ్ళవలసి ఉంటుందని వారికి ఎంతో ఇబ్బందికరంగా ఇబ్బందులతో చదువుకోవడానికి వెళ్లవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్.మండల శాఖ ఉపాధ్యక్షులు సూరిటి బన్నీ.కళ మంచి ఇన్చార్జి రాకేష్.ఎస్ ఎఫ్ ఐ ఇంచార్జ్ చిన్న రాయుడు.ప్రశాంత్. వసంత్.రవి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ పై రూట్ బోర్డు ఏర్పాటు చేయండి ట్రాఫిక్ అధికారులను కోరుకుంటున్న వాహనదారులు

**గద్వాల్ సూర్య న్యూస్ :** గద్వాల పట్టణంలో ఉన్న ఫ్లై ఓవర్ పై అయిజ, రాయచూర్‌కు వెళ్లే వాహనాదారులకు గద్వాల పట్టణంలోకి రాకుండా ఫ్లైఓవర్ మీద నుండి ఐజ, రింగ్ రోడ్ నుండి రాయచూరుకు వెళ్లే విధంగా బోర్డ్ పెద్దగా ఏర్పాటు చేయవలసిందిగా ట్రాఫిక్ ఎస్సై అధికారులను వాహనదారులు కోరుకుంటున్నారు. ఫ్లైఓవర్ పై అయిజ, రాయచూరు బోర్డు చిన్నగా ఉండటం వలన వాహనదారులకు కనిపించకపోవడంతో గద్వాల పట్టణంలోకి వస్తున్నాయి. కావున అధికారులు స్పందించి ఫ్లై ఓవర్ మీద నుండి రాయచూర్‌కు వెళ్లే విధంగా వాహనదారులకు కనిపించే విధంగా కూడా పెద్దగాబోర్డు ఏర్పాటు చేయవలసిందిగా వాహనదారులు కోరుకుంటున్నారు.

# నేడు వందేమాతరం సమూహగానం ఆలపించాలి

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** వందేమాతరం గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ 7 నవంబర్ 1875 సంవత్సరంలో రచించారు.ఈ రోజుకి 150 సంవత్సరాలు పూర్తి అయిన నేపద్యంలో ,150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ రోజు ఉదయం 10 గంటలకు పూర్తి రూపంలో వందేమాతరం సమూహ గానం చేయాలని కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం నుండి రాష్ట్రప్రభుత్వానికి గురువారం ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 7వ తేదీన బంకిం చంద్ర ఛటర్జీ రచించిన భారత జాతీయ గీతం (జాతీయ పాట) వందేమాతరం యొక్క 150వ వార్షికోత్సవం. ఈ సందర్భాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి, సూచనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. అన్ని జిల్లా కలెక్టర్లు ఈ రోజు ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లలో, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధీకృతమైన వందేమాతరం యొక్క సమూహ గానంను నిర్వహించాలి. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ప్రభుత్వ ,స్థానిక సంస్థ ,ఎయిడెడ్ ,గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కూడా అదేవిధంగా ఉదయం 10:00 గంటలకు సమూహ గానం కార్యక్రమాలను నిర్వహించేలా అన్ని జిల్లా కలెక్టర్లు చూడాలి.అవసరమైన చర్యల కోసం ఈ విషయంపై తగిన సమాచారాన్ని అన్ని శాఖాధిపతులు, అధికారులు, విద్యా సంస్థల అధిపతులకు ఆదేశాలు జారి చేశారు. కార్యక్రమానికి సంబంధించిన ఛాయాచిత్రాలు మరియు చిన్న నివేదికను ఈ రోజు సాయంత్రం లోగా ప్రభుత్వానికి సమర్పించాలి. కె. రామకృష్ణారావు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి పలు సూచనలు చేశారు.

# ప్రాణాలను హరిస్తున్న కల్తీకల్లు పట్టించుకోని అధికారులు

## - నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలాల్లో గ్రామ గ్రామాన కల్తీకల్లు జోరుగా కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ఆరోపించారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తీ కల్లు తయారీలో మరికల్ అడ్డగా మారిందన్నారు.మరికల్ మండల కేంద్రంలోని మాధవరం గ్రామానికి వెళ్లే రహదారిలో కల్తీకల్లు జోరుగా తయారు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. ఈ సంవత్సరంలో ఏ ఒక్కరోజు కూడా కల్తీకల్లు పై ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీలను పరిశీలించిన దాఖలు లేవని ఆయన ఆరోపించారు. కల్తికలు సేవించి వృద్ధులు మోకాళ్ళ నొప్పులతో ఇబ్బందుల గురవుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మరికల్ మండలంలో కల్తీకల్లు నివారించకపోతే నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ధర్నా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.కల్తీకల్లు జోరుగా కొనసాగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు.మరికల్ మండలాల్లో బెల్ట్ షాపులు విచ్చలివిడిగా కొనపారుతును ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కల్తీకల్లుతో అమాయకుల ప్రాణాలను బలి కాకముందే కల్తీకలను నివారించాలని హెచ్చరించారు.మండలాల్లోని వివిధ గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతుందన్నారు.

# మండల స్థాయి పోటీలు




**కృష్ణ సూర్య న్యూస్:** టీసాబ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస ,వ్యాసరచన, క్విజ్ పోటీలు మండల విద్యాశాఖాధికారి నిజాముద్దీన్ అధ్యక్షతన గురువారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కృష్ణ హైస్కూల్, గుడేబల్లూర్, ముడుమల్ ,కున్సి పాఠశాలల 6 నుంచి 10 వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొన్నారు. ఆనంతరం ఉపన్యాస పోటీలో మొదటి స్థానంలో గుడేబల్లూర్ పాఠశాల విద్యార్థి సింధు,రెండవ స్థానంలో ముడుమాల పాఠశాల విద్యార్థి నర్సిములు, వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో కృష్ణ పాఠశాల విద్యార్థి గాయత్రి , రెండవ స్థానంలో ముడుమాల పాఠశాల విద్యార్థి వై.అమృత, క్విజ్ పోటీలో మొదటి స్థానంలో కృష్ణ పాఠశాల విద్యార్థులు,రెండవ స్థానంలో గుడేబల్లూర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆనంతరం పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు 10 తేదీ సోమవారం నారాయణపేట జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కృష్ణ మండలాని ప్రథమ స్థానంలో నిలపాలని సూచనలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, కిషోర్ కుమార్, జిల్లా నరసిమయ్య శెట్టి, జి నాగరాజు, తిరుమల రావు, దండు శేఖర్,పి. రాఘవేంద్ర, అనిల్ కుమార్, ఖాసీంఆలీ, సత్యనారాయణ రెడ్డి, తిమ్మప్ప, అమీన్ రెడ్డి,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్ సంతోష్

**గద్వాల్ సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మిల్లుల యజమానులు తలపెట్టిన సిసిఐ కొనుగోళ్ల బంద్ ను ఉపసంహరించుకోవడం జరిగిందని, ఈనెల 6వతేది నుండి యధావిధిగా పత్తికొనుగోలు ప్రక్రియ జరుగుతుందని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. వర్షాల వలన ప్రస్తుత పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళ్లు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని ఆయన అన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమశాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు.

# 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన బాధ్యత : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల సూర్యన్యూస్:** జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత న్యాయాధికారులతో సమన్వయం పెంచి బాధితులకు వేగంగా న్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు సూచించారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన సమీక్షా సమావేశంలో ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల స్థితిని పరిశీలించారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి లోక్ అదాలత్ లో పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్న చిన్న వివాదాలను కోర్టుల వరకు తీసుకెళ్లకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించడం సమాజానికి మేలు చేస్తుందని ఎస్పీ గారు తెలిపారు. అదేవిధంగా క్రిమినల్ కేసుల్లో నిందితులపై దృఢమైన ఆధారాలతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుని కన్విక్షన్ రేటును పెంచాలని సూచించారు. కేసుల పురోగతిని నిరంతరం పరిశీలించి, అవసరమైతే ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన బాధ్యత అని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల్ %-% అలంపూర్ %-% శాంతినగర్ సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో పాటు డి.సి.ఆర్.బి ఎస్సై బి. స్వాతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగ చాటుగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం

- ప్రోటోకాల్ పాటించని జిల్లా అధికారి
- జిల్లా మంత్రులను ఎమ్మెల్యేలను సైతం బెకాతర్
- ఏడి రజినీ తీరు ప్రభుత్వానికి పెద్ద అవమానం
- చేప పిల్లల పంపిణీ అడ్డుకున్న జిల్లా మత్స్యకారులు
- కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై మూడవ రకం చేప పిల్లల పంపిణీ రంగం సిద్ధం
- తమకు న్యాయం చేయాలని మత్స్యకారుల వేడుకోలు




**బిజినపల్లి సూర్యన్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్నటువంటి ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో కొందరు అధికారుల తీరుతో ప్రభుత్వానికి పెద్ద మచ్చ ఏర్పడుతుందని కొందరు మత్స్యకారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు మత్సకారులను ఉచిత చేప పిల్లలతో ఆదుకోవాలని ఎన్నో కోట్లు వెచ్చించి నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు పోతున్న ప్రభుత్వానికి కొందరు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ధనార్జనే ధ్యేయంగా మత్స్యకారులకు ప్రభుత్వానికి తూట్లు పొడుస్తున్నారు తాజాగా గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో సీడ్ ఫామ్ నుండి జిల్లాకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎక్కడో ఆంధ్ర నుండి మూడవ రకం చేప పిల్లలను తీసుకొచ్చిన కాంట్రాక్టర్ తో గ్రామపంచాయతీ వద్ద టెంటు ఏర్పాటు చేసి జిల్లాలోని రెండు మూడు గ్రామాలను పిలిపించుకొని చేప పిల్లలు పంపిణీకి ఏర్పాటు చేశారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో కనీసం మంత్రులకు గాని ఎమ్మెల్యేలకు గాని ఎమ్మెల్సీలకు గాని సమాచారం ఇవ్వకుండా అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో సైతం ఏ ఒక్క ప్రజా ప్రతినిధి ఫోటో ఏర్పాటు చేయకుండా ప్రోటోకాల్ పాటించకుండా ఏడి రజిని వ్యవహరించిన తీరు మత్సకారులు ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు కనీసం మర్యాద ఇవ్వాలన్న ధ్యాసే లేకుండా వ్యవహరించిన తీరు అందరిని ఆశ్చర్యపరిచింది కాంట్రాక్టర్ తో కుమ్మక్కై చడి చప్పుడు కాకుండా చేప పిల్లలను పంపిణీ చేసి సంతకాలు పెట్టించుకుని వెళ్లాలని ధోరణిలో వ్యవహరించిన తీరు ఏ మాత్రం బాగాలేదని మస్యకారులు తమ ఆవేదన వ్యక్తం చేశారు కాంట్రాక్టర్ నాణ్యమైన చేప పిల్లలను ఎక్కడ తయారు చేశాడో మత్స్యకారులకు చూపించాలని ప్రశ్నించిన కొందరు మత్సకారుల పైన పోలీసులకు ఫిర్యాదు చేసి తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని బెదిరింపులకు ఏడి రజిని పాల్పడడం చర్చనీయాంశంగా మారింది ప్రతి సంవత్సరం కాంట్రాక్టర్ చేప పిల్లలను పంపిణీ చేసే కార్యక్రమం ఏ మండలానికి ఆ మండలంలో చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారు కానీ ఈ సంవత్సరం కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ నాగర్ కర్నూల్ తాలూకాలకు సంబంధించి మత్స్యకారులు బిజినపల్లి మండలం ఖానాపూర్ కే వచ్చి చేప పిల్లలు తీసుకెళ్లాలని ఆదేశించడంతో మత్సకారులు ఆందోళనకు దిగారు మండల కేంద్రాలలో ఏర్పాటు చేస్తే రవాణా ఖర్చులు తగ్గుతాయని ఇక్కడ ఇవ్వడం వల్ల రవాణా ఖర్చులు ఎవరు భరిస్తారని మత్సకారులు ఆందోళనకు దిగారు దీంతో చేసేదేమీ లేక మసకారులు వెళ్లిపోయిన తర్వాత మంత్రులు ఎమ్మెల్యేలు ఉన్న ఫ్లెక్సీని తాత్కాలికంగా ఏర్పాటు చేసి కొందరు మత్సకారులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారని ప్రెస్ మీట్ పెట్టడం ఏ మాత్రం సరికాదని మత్సకారులు అంటున్నారు ఇప్పటికైనా ఏడి రజిని పైన విచారణ చేసి ఆమెను సస్పెండ్ చేయాలని కొందరు మత్సకారులు డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పథకంలో భారీ అక్రమాలు

- బినామీ పేర్లతో నిధులు మాయం
- చనిపోయిన వారి పేర్లపైనా చెల్లింపులు



**ఊట్కూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని మొగ్దంపూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) భారీ అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. పనిచేయని వ్యక్తుల పేర్లతో బినామీ ఖాతాల ద్వారా నిధులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీ బృందం తేల్చింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనుల వివరాలను సమాచార హక్కు చట్టం%-%2005 కింద సామాజిక ఉద్యమకారుడు కొనింటి నర్సింహులు కోరగా, అందిన సమాచారం పరిశీలనలో పలు అక్రమాలు బయటపడ్డాయి. గ్రామంలోని క్షేత్ర సహాయకుడు గతంలో మూడు సార్లు సస్పెండ్ అయ్యి తిరిగి విధుల్లో చేరినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన పర్యవేక్షణలోనే చనిపోయిన వారి పేర్లతో, పనికి హాజరు కాకపోయిన లబ్ధిదారుల పేర్లతో భారీగా బోగస్ బిల్లులు సృష్టించి నిధులు విత్‌డ్రా చేసినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. ప్రస్తుతం 14వ విడత సామాజిక తనిఖీ బృందం ఊట్కూర్ మండలంలో పర్యటిస్తోంది. మొగ్దంపూర్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే చేసిన బృందం ఆశ్చర్యపోయే వివరాలు బయటపెట్టింది. అసత్య హాజరు నమోదు చేసి జరిగిన చెల్లింపులు వాస్తవమని బృందం నిర్ధారించింది. ఈ అవకతవకల పై ఉద్యమకారుడు కొనింటి నర్సింహులు జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది. అక్రమాలకుపాల్పడినఅధికారులను వెంటనే సస్పెండ్ చేసి, విచారణ జరపాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట, సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో ఉచిత సూపర్ స్పెషాలిటీ మెగా క్యాంప్‌ను లయన్స్ క్లబ్ మరియు సిబిఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన సూపర్ స్పెషాలిటీ మెగా క్యాంపును డాక్టర్లులతో కలిసి టీపీసీసీ ఉపాధ్యక్షులు ప్రముఖ సీనియర్ వైద్యులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మరియు జిల్లా వైద్యాధికారి రవి నాయక తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత మెడికల్ క్యాంపులో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రభు, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, డాక్టరు ప్రదీప్ మహేష్ యస్వీఎస్ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రత్యేక విద్య కార్యక్రమాల గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట టౌన్ సూర్యన్యూస్:** చదువుల పండుగ పిల్లలను ఆత్మవిశ్వాసం ఆలోచన శక్తి పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థులలో నేర్చుకునే ఉత్సాహాన్ని పెంపొందించేందుకు చదువుల పండగ కలలు కనేద్దాం నేర్చుకుందాం సాధిద్దాం అనే ప్రత్యేక విద్యా కార్యక్రమాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ చదువుల పండగ పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని సంభాషణ నైపుణ్యాలు పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. భాగంగా రీడ్ ఏ తాన్, స్పార్క్ (స్పెల్లింగ్ అండ్ క్విజ్), మనీ మంత్ర, స్పేస్ అవర్, టీ మేకర్ స్పేస్ అండ్ ఏటీఎం ల్యాబ్, వేదిక్ మ్యాస్, ఫ్యూచర్ డాట్స్ కెరీర్ గైడెన్స్, యంగ్ ఒరేటర్ క్లబ్ ఒంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. డీఈఓ గోవిందరాజు మాట్లాడుతూ ప్రతిపాఠశాలలో విద్యార్థులందరికీ ఈ కార్యక్రమాలపై అవగాహన కలగాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలలో ఈనెల 10 నాటికి క్విజ్ స్పెల్ బి రీడింగ్ పోటీలు నిర్వహించి మండల స్థాయిలో ఈ నెల 11న ఫైనల్ పూర్తి చేయాలని ఎంఈఓలకు ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు

## స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి



**పాలమూరు సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణం టీచర్స్ కాలనీ లో గల వాక్సీ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మరియు ఐటీ కోర్సులలో శిక్షణ పొందుతున్న యువతకు ఉచిత స్టడీ మెటీరియల్ ను గురువారం ఉచితంగా పంపిణి చేశారు. కార్యక్రమానికి శ్రేయోభి సంస్థ చైర్మన్,జిల్లా స్పోర్ట్స్ కబడ్డీ అధ్యక్షులు ఎం. పి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. స్టడీ మెటీరియల్ వినియోగించుకొని యువతీ, యువకులు తమ స్కిల్స్ మెరుగు పరచుకొని, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించాలన్నారు. పోటీ ప్రపంచంలో స్కిల్స్ చాలా ముఖ్యమని,దీనికి గాను వాక్సీ ట్రైనింగ్ సెంటర్ వారు మన మహబూబ్ నగర్ పట్టణం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని వారు చూయించే ప్లేస్ మెంట్లలో స్థిరపడాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న యూత్ స్కిల్ డెవలప్మెంట్ ఆర్గనైజర్ మెట్ట యాదయ్య మాట్లాడుతూ వాక్సీ స్కిల్ డెవలప్మెంట్ వారు ఉచిత వసతి, భోజనం, యూనిఫామ్ మరియు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు.విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ రంగాలలో రాణించి ఉద్యోగులుగా స్థిరపడాలని కోరారు. కార్యక్రమంలో వాక్సీ ట్రైనింగ్ సెంటర్ కో -ఆర్డినేటర్ రవి కుమార్, ట్రైనింగ్ సెంటర్ ఫాకల్టీలు నిశిత రాం, అరుణ్ శౌరి,ప్రసాద్, రాము,కృష్ణవేణి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు : ఎంపీడీఓ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జయరాం నాయక్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రాన్ని, మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తులను, గ్రామపం చాయతీ రికార్డులను, ప్రాథమిక పాఠశాలను, ఉప-ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మారుమూల పల్లెల్లో, తాండాలల్లో మురుగునీరు అపరిశుభ్ర వాతావరణంలో, వీధుల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కల వల్ల ప్రజలకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అంగన్వాడీ కేంద్రాలలో మెనూప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, గ్రామంలోని ఉప-ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757